ఆంధ్రపత్రిక
317027

The Andhra Patrika, Madras. { Regd. No. M. 5118 Vol. 34 No. 321 MONDAY 15th MARCH 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

"కూపస్థ మండూకతత్వం దేశానికి, జాతికి వినాశ హేతువు"

మన దేశంలో తయారైన ప్రథమ జాతీయ నౌక జల ప్రవేశోత్సవం

విశాఖపట్నంలో భారత నాయకుల సమక్షంలో శాస్త్రోక్తంగా జల ఉష సాగర ప్రవేశం

పది కాలాలపాటు సుఖంగా ప్రయాణంచేసి దేశదేశాలకు మన సందేశాన్ని అందించమని ప్రధాని నెహ్రూ ఆశీర్వాదం

విశాఖపట్నం, మార్చి 14: స్వతంత్ర భారత ప్రధాని పండిత జవహర్లాల్ నెహ్రూ సపరివారముగా ఈ వుదయం నాగపురం నుండి విమానంలో ఇచ్చటికి వచ్చారు. సరిగ్గా ఉదయం 10 గంటల 20 నిమిషాలకు సింధియా వారి 'జలఉష' నౌక జలప్రవేశోత్సవం పండితులు వేదాధ్యయనం చేస్తుండగా జరిపారు. ముందు భారత ప్రధానికి పురోహితులు మహదాశీర్వచనం చేశారు. జలఉష ముందుభాగం వద్ద ఈ కలాపం అంతా శాస్త్రోక్తంగా జరిగింది.

పండిట్ నెహ్రూ నౌకను 'జలఉష' అని నామకరణం చేసి, పది కాలలపాటు సౌఖ్యప్రదమైన ప్రయాణాలు సాగిస్తూ, ఐశ్వర్యంతో తులతూగ గలదని ఆశిస్తున్నామన్నారు.

ప్రధాని జలఉషపై కుంకమతో స్వస్తిక చిహ్నమును వ్రాసి, కొబ్బరి కాయలు కొట్టి జలప్రవేశోత్సవం జరిపారు. వెంటనే నౌక అతి ఠీవిగా, సముద్రంలోకి వెళ్ళింది. పండిట్ నెహ్రూ ఆనందాతిశయంతో, నౌక సాగరప్రవేశాన్ని వీక్షించారు.

"ఈనాడు జలప్రవేశ మహోత్సవం జరుపుతున్న 'జలఉష' నౌకతోపాటు ఇకమీద ఇనేక నౌకలు చిన్నవీ పెద్దవీ వరంపరగా తయారై, అంత ఖండాంతరాలకు పోయి స్వతంత్రభారత సందేశాన్ని ప్రపంచ నిర్దేశలకూ వ్యాపింపచేయాలని కాంక్షిస్తున్నాను," అని భారతప్రధాని నెహ్రూ జల ప్రవేశ మహోత్సవం జరిపిన మీదట సభికులకు ఉద్బోధించారు.

ప్రధాని పండిత నెహ్రూకు పూర్ణాయురారోగ్యాలను, శక్తి, ఐశ్వర్యములను ప్రసాదించుగాక అని పండితులు ఆశీర్వదించారు. వాల్చంద్ హీరాచంద్ గారు సింధియా కంపెనీ తరఫున ప్రధాని నెహ్రూకు స్వాగతం చెప్పారు. పండిట్ నెహ్రూ సమాధానమిస్తు ప్రభుత్వం ఈ ప్రధాన పరిశ్రమకు అన్నివిధాలా సహాయం చేస్తుందన్నారు. ఈపని పూర్తి అయిన తరువాత భారత ప్రధానామాత్యులను సింధియా కార్మిక సంఘం వారు వినతిపత్రాన్ని సమర్పించారు. పండిత నెహ్రూ హిందీలో కార్మికులకు హితబోధ చేశారు. సింధియా

(2-వ పేజీ చూడుడు)

భారత నౌకాపరిశ్రమకు ప్రభుత్వ సహాయం

జవహర్లాల్ నెహ్రూకు శ్రీ వాల్చంద్ విజ్ఞాపన

విశాఖపట్నం, మార్చి 14:

సింధియా స్టీమ్ నావిగేషను కంపెనీ డైరక్టరుల సంఘం అధ్యక్షుడు శ్రీ వాల్చంద్ హీరాచంద్ భారతప్రధాని పండిట్ నెహ్రూకు స్వాగతం చెప్తూ, భారతనౌకా పరిశ్రమ చరిత్రను సింధియా కంపెనీ భారత నౌకా వ్యాపారాభివృద్ధికి భారతనౌకా నిర్మాణానికి గత ... దశాబ్దాల్లోనూ ఎక్కువగా చేసిన కృషిని వివరించారు. 1929 వ సంవత్సరంలో పండిట్ మోతీలాల్ నెహ్రూ సింధియా వారి నౌక జలదూత జలప్రవేశోత్సవం జరిపిన కథనాన్ని జ్ఞాపకం చేసి భారతదేశంలో భారతీయుల చేతుల్లో, భారత కార్మికుల నైపుణ్యంతో తయారు చేసిన ప్రథమ భారత జాతీయ నౌకకు పండిట్ జవహర్లాల్ నెహ్రూ జలప్రవేశోత్సవం చేయుట ఎంతో సమంజసము గను, సముచితముగను ఉన్నదన్నారు.



మహాత్ముని సంస్మరణ

గాంధిమహాత్ముని ఆశీర్వాదబలంవల్ల సింధియా కంపెనీవారు తమ లక్ష్యమును సాధించిన శుభసమయాన ఆ మహాత్ముడు లేకపోయి నందున శ్రీ వాల్చంద్ చాలా విచారాన్ని వెలిబుచ్చారు. గాంధీకి సింధియాతో దాదాపు 30 సంవత్సరాల సంబంధం ఉండేదనీ 1919 వ సంవత్సరంలో సింధియా వారు తమ ప్రథమనౌకను వస్తసము ద్రాలపైకి పంపుతుండగా ఆ సమయాన గాంధిజీ పంపిన సందేశాన్ని శ్రీ వాల్చంద్ స్మరించారు. "1941 వ సంవత్సరంలో ఈ నౌకానిర్మాణ కార్ఖానాకు డాక్టరు రాజేంద్రప్రసాదు శంకుస్థాపనోత్సవం జరిపి

(2 వ పేజీ చూడుడు)



'మీరునిర్మించునౌకలను మీబిడ్డలుగ భావింపుడు'

కార్మికులకు భారతప్రధానామాత్యుని హితోపదేశము

['ఆంధ్రపత్రిక' ప్రత్యేక ప్రతినిధి]

విశాఖపట్నం, మార్చి 14: 'జలఉష' నౌకాజల ప్రవేశోత్సవానంతరం భారత ప్రధానామాత్యుడు పండిత జవహర్లాల్ నెహ్రూగారు నౌకాశ్రయ కార్మికులనుద్దేశించి ఉపన్యసించుచు, కార్మికులు తాము నిర్మించిన నౌకలను తమ స్వంత బిడ్డలుగా భావించవలెనని, నౌకల నిర్మాణమును వేగముగ, మనస్ఫూర్తిగ సాగించవలెనని ఉద్బోధించిరి.

భారతదేశములో నిర్మాణమైన ప్రథమ నౌక నిర్మాణదినంలో కార్మికత గాఢాశేమీ లేనందుకు సంతోషము వెలిబుచ్చి, మన నౌకా పరిశ్రమాభివృద్ధికి ఇది శుభసూచకమనిరి. ఈ నౌకలు మన దేశమునకు చెందినవి. అవి పత్వరముగ అభివృద్ధిచెందుటకు కార్మికులు కృషి చేయవలెను. ప్రజలసౌభాగ్యం దేశంలో జరుగు ఉత్పత్తిపైననే ఆధారపడును. దేశక్షేమముకొరకు కార్మికులు శాంతియుతముగ నడుచుకొనవలెను. తమ తగాదాలను చట్టసమ్మతి పద్ధతులమూలమున ప్రభుత్వసహాయముతో పరిష్కరించుకొనుటకు ప్రయత్నించవలెను. సమ్మెలు దేశములో ఉత్పత్తికి విఘ్నము కలిగించును. కార్మికులు దేశక్షేమమునే మనసునందుంచుకొనవలెను. విశాఖపట్నంలోని కార్మికులు, ప్రపంచంలో భారతదేశ ప్రతిష్ఠను పెంపొందించుటలో తమ పాత్రను తాము నిర్వహించ గలరని ఆశించుచున్నాను. అని నెహ్రూగారు ఉపన్యసించిరి.

వివిధదేశాలతోస్నేహసహకారభావాన్ని పెంపొందజేయాలని విశాఖపట్నంలో ప్రధాని నెహ్రూ ప్రబోధం

"యువకులు విరివిగానౌకాశాఖలోచేరాలి"

"ఈ విశాఖపట్నంరేవు కేవలం నౌకానిర్మాణ కేంద్రమే కాదనీ భారతదేశ ప్రాచ్యతీరంలో అతి ప్రధానమైన నౌకాశ్రయంకూడా సనీ జ్ఞాపకం వుంచుకోవాలి. ఇది సర్వతోముఖంగా వృద్ధిచెందాలి. భారతీయ యువకులందరూ అవిరతోత్సాహంతో నౌకాశాఖకు చెందిన వివిధ ఉపశాఖలలోనూ చేరాలని కూడా కోరుతున్నాను. నేను యువకుడినై వున్నట్లయితే, నౌకాశాఖలోగాని విమానశాఖలో గాని తప్పక చేరేవాడిని. ఇంతకుమించి నన్నాకర్షించ గలిగిన ఉద్యోగం మరేదిలేదు. కాని, దురదృష్టవశాత్తు నాపై నా జీవితమే నిర్దయ చూపుతున్నది; నా పరిస్థితి ఉయ్యాలలూగుతున్న ఒకపీఠంలో ఆసీనమైనట్లు తోస్తున్నది" అని ప్రధాని నెహ్రూ ఉగ్గడించాడు.

నౌకానిర్మాణ పరిశ్రమకు ప్రభుత్వం సర్వదా చేయగలిగిన సహాయమంతా తప్పక చేస్తుందని హామీ ఇస్తూ నెహ్రూ పండితుడు, "వ్యక్తిగత యాజమాన్యంకింద సాగుతున్నప్పటికీ, ఈ పరిశ్రమ దేశ పురోభివృద్ధికి అతి ప్రధానమైనది కాబట్టి, ప్రభుత్వం దీన్ని స్వంత పరిశ్రమగానే భావించి అభివృద్ధికి కావలసిన సర్వసౌకర్యాలనూ కలిగిస్తుంది," అని ఉద్ఘాటించాడు. నౌకానిర్మాణ పరిశ్రమను యజమానులు నూటికి నూరుపాళ్లు సామర్థ్యంతో సాగించినట్లయితే, అది నూటికి నూరు పాళ్లు ప్రభుత్వ పరిశ్రమే వనిపించుకో గలుగుతుందని నెహ్రూపండితుడు అన్నారు. ఈపరిశ్రమలో ప్రభుత్వానికి అతి సన్నిహితమైన శ్రద్ధ, ఆసక్తి వున్నదని స్పష్టపరిచారు

పండిట్ నెహ్రూ శ్రీ వాల్చంద్ హీరాచంద్ గారి స్వాగతవచనానికిముందు కిహిందీలోనూ అనంతరం ఇంగ్లీషులోనూ సమాధానమిచ్చారు. జల ఉష జలప్రవేశోత్సవం ఆదివారం ఉదయం 10-20కి విశాఖపట్నం రేవులో జయప్రదంగా జరిగింది. (ఈ కార్యక్రమం విడిగా ప్రకటింపబడినది)

హర్షధ్వానముల మధ్య భారత ప్రధాని పండిత జవహర్లాల్ నెహ్రూ లేచి 'జల ఉష'ను జల ప్రవేశము చేయు సందర్భమున ఇట్లు ఉపన్యసించిరి:—"ఇట్టి నౌకల జలప్రవేశ మొదటి ఉత్సవ సమయమందు శతాబ్దాల క్రితము మన నౌకా పరిశ్రమ ఎట్టి ప్రాభవము నందినదో అది మన మనస్సులకు స్ఫురణ వచ్చుట సహజము. పూర్వకాలమున మన నౌకా పరిశ్రమ, వైభవ, ప్రాభవములంది, కొంత కాలము ఉచ్ఛదశయందుండెను. దేశదేశాలకు మననౌకలు పోయివచ్చుచుండెను. ఎంతో నైపుణ్యంతో మనవారు నౌకల నిర్మించుచుండిరి. కాని నేడు అదంతయు చరిత్రాత్మకమై పోయినది.

మధ్య యుగములో మన పరిశ్రమ పూర్తిగ శిథిలమై పోయినది. అది యంత్రయుగమును, ఇప్పుడు నూతన వ్యవస్థలు ఏర్పడినవి. నవ శకారంభమైనది. కనుక శిథిలమై పోయిన మన ఆ గొప్పపరిశ్రమ పునరుద్ధరింపబడుట సమంజసము, అవశ్యకము కూడ. ఈ నౌకాజల ప్రవేశోత్సవ సమయాన ప్రభుత్వ నౌకా సామ్రాజ్యం స్ఫురణకు వచ్చుట సహజము.

కొద్దికాలము క్రితమే మన భారత ప్రభుత్వ నౌకను గూడాతరంగములపై వదలితిమి. అది అప్పుడే అనేక తుఫానుల నెదుర్కొన్నది. భవిష్యత్తునందు మున్ముందు రాబోవు మనము ఎట్టి తుఫానునైనా ఎదుర్కొనగల దార్ఢ్యము కలిగియున్నామని అనుభవమువల్ల ద్యోతకమైనది. మనమీనౌక నిప్పుడు జలప్రవేశ మొనర్చుచున్నాము.

భారతదేశము ఇతర ప్రపంచముతో పూర్తిగా సంబంధము లేకుండా ఉండలేదు. మహా పర్వతములవల్లను, సముద్రములవల్లను మనదేశము ఇతర ప్రపంచముతోను విడివడియున్నను, గత 150 సంవత్సరముల నుండి పాశ్చాత్య దేశములతోను, ముఖ్యముగా ఇంగ్లండుతోను మనకు సంబంధం ఉంటూ వచ్చినది. కాని అంతకుపూర్వము మలయా ఇండోనేషియా, మున్నగు ప్రాచ్యదేశములకు సంబంధించి ఉండినది. అది చాలా పరిమితమై ఉండినది. ప్రపంచమందలి ఇతర ప్రాంతములతో గూడా సంబంధము ఉన్నది. మనపూర్వులు పర్వతములను, సాగరములను దిగమించి సాంస్కృతిక, సైనిక సాహస కృత్యములను సాధించి ఉండిరి. ఇతరులతో సంబంధము లేకుండా

అని మనలో ఒక సంప్రదాయము ఉన్నది. దేశముదాటి వెళ్ళరాదని నిషేధించు ఈ మతము ఏటివంటిదో! ఇట్టి మతానుభవము ఎంతగనో అనుభవించితిమి. ఇట్టి సంకుచిత భావము, సంకుచిత దృష్టి తెచ్చిపెట్టు సంప్రదాయము సంప్రదాయ కాదు. మంగళ మతము కాదు. (వినుడు, వినుడు) ఇట్టి సంకుచిత భావము మనల నాశనం చేసినది. మన తల్లి, మన సోదరుడు, సోదరి ఇక్కట్టుల పాలగుచున్నారన్న మన మూపోయి చూచుటకు అవకాశము ఉండకలదా? అట్టి సంకుచితదృష్టి కూడదు.

మనము భారతప్రభుత్వమను నౌకను భవిష్యత్సాగరమున వదలుచున్నాము. ఈ విధముగా మనము భారతదేశమును, భారత పరిశ్రమలను అభివృద్ధిపరచవలసి ఉన్నది. ఇతర దేశములతో సహకరించి స్నేహముతో పనిచేయవలసి ఉన్నది. మనము కూపస్థమండూకములవలె కాక్కొనక ఇతరదేశములతో సంబంధములను సాగించుకొనవలసి ఉన్నది. ప్రత్యేకంగా సంబంధం లేకుండా ఉండుట దేశమునకు వినాశము చేకూర్చగలదు. ప్రపంచమందలి ఇతర దేశములతో సమాన స్థితిలో ఉండవ

2 వ పేజీ చూడుడు

కాంగ్రెస్ ప్రభుత్వాలకు సంఘాలకు వుండవలసిన సన్నిహిత సంబంధాలు

ముఖ్యవిధానాలనునిర్ణయించేటప్పుడు ప్రతిప్రభుత్వం కాంగ్రెస్ కమిటీలనుసంప్రతించాలని నెహ్రూ ఉద్బోధ

నాగపూర్, మార్చి 13: ఇక్కడ ప్రభుత్వ భవనావరణంలో గతరాత్రి కాంగ్రెస్ ప్రచారకుల సమావేశం జరిగినది. భారతప్రధాని నెహ్రూ కాంగ్రెస్ ప్రచారకుల బాధ్యతలను ఉద్బోధిస్తూ దాదాపు గంటసేపు ప్రసంగించారు. ముప్ఫై కోట్ల మంది భారతీయులను ఎదుర్కొంటున్న బాధ్యతల భారాన్ని మహాత్ముడు మోస్తు వచ్చాడనీ, ఆయన మరణానంతరం భారమంతా ఇప్పుడు కాంగ్రెస్ ప్రచారకులపై పడ్డదనీ నెహ్రూ హెచ్చరిక చేశాడు. భారతజాతి సమస్త శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ వారందరూ పక్ష

కాంగ్రెస్ సంఘాధ్యక్షులు, సభ్యులు, నాగపూర్ నగర కాంగ్రెస్ సంఘసభ్యులు దాదాపు 400 మంది ఈసభకు హాజరైనారు.

నెహ్రూ ఉపన్యాసాంశాలు: "కాంగ్రెస్ సంస్థ ప్రతిష్ఠ, దానిబలము ఇప్పుడు పూర్తిగా కాంగ్రెస్ ప్రచారకుల పైనే ఆధారపడి వున్నది. మనకందరికీ చిరకాలం ఉత్సాహంతో ఆదేశాలను కలిగించి మార్గదర్శకుడైన గాంధిజీ ఈనాడు లేడు. ఆయన సంకల్పించిన ... కార్యక్రమాన్ని నిర్వహించవలసిన బాధ్యత ఇకమనపై బడింది. కాంగ్రెస్ వారందరూ ఆత్మపరీక్ష

డైరెక్టరేట్ ఆఫ్ రీసెటిల్మెంట్ అండ్ ఎంప్లాయ్మెంట్

కార్మిక మంత్రిత్వము, భారతప్రభుత్వము. మద్రాసు.

ఎం. అండ్ ఎస్. ఎం. మరియు సౌత్ ఇండియన్ రైల్వేలలో, నాన్ గెజిటెడ్ సర్వీసులలో రిజర్వు చేసిన ఖాళీలు

యుద్ధములో పనిచేసినవారికై ప్రత్యేకించబడిన రైల్వే ఉద్యోగపు ఖాళీలకు దరఖాస్తులు దాఖలుచేయవలసిన కడపటి తేది 1948 మార్చి 31 అని రైల్వేబోర్డువారిచే ఇటీవల గావింపబడిన ప్రకటన గమనింప గోరుచున్నాము. రైల్వేలో ప్రత్యేకించబడిన ఉద్యోగపు ఖాళీలకు రిజిస్టరుచేయించి దరఖాస్తులు ఇవ్వదలచిన యుద్ధంసర్వీసు అభ్యర్థులు, వారి ప్రదేశములోని ఎంప్లాయ్మెంటుఆఫీసులకు 1948 సం-రం మార్చి 31 తేది లోగా వెళ్లి అచట సంప్రదించవలెను.

1948 సం॥రం మార్చి 31 తేది అనంతరం చేయబడిన దరఖాస్తులుగాని, సంప్రదింపులుగాని గమనింపబడవు.

కళాశాలల్లో, పాఠశాలల్లో విద్యార్థులందరికీ సైనిక శిక్షణ

మూడు ప్రత్యేక దళాల ఏర్పాటుకు నిర్ణయం: అధినివేశ శాసనసభలో రక్షణమంత్రి ప్రకటన

ఢిల్లీ, మార్చి 13: జాతీయ సైనికశిక్షణ దళములను ఏర్పాటు చేయవలెనని కుంజ్రూకమిటీ తమ నివేదికలో సూచించిన ప్రకారముగా ఇండియా గవర్నమెంటువారు మూడు సైనిక శిక్షణ దళములను ఏర్పాటు చేయుటకు నిశ్చయించిరని నేడు భారత పార్లమెంటులో సైనికశాఖమంత్రి బలదేవుసింగుగారు ప్రకటించిరి.

దేశములోని విశ్వవిద్యాలయము లందును కాలేజీలయందును ఒక పెద్ద సైనికదళము ఏర్పడును. దీనిలో 32,540 మందికి సైనికశిక్షణ మొసంగబడును. ఇవిగాక రెండవదళము హైస్కూల్సులోని మొగపిల్లలకు ఉద్దేశింపబడినది. దీనిలో 1,35,000 మందికి శిక్షణ మొసంగబడును. మూడవ సైనికదళ మొకటి యువతుల కొరకై ఏర్పాటు చేయబడును.

ఈ ఏర్పాట్లు చేయుటకై ఒక కమిటీ నెలకొల్పబడును. మూడుదళముల అయొక్క సైనికశాఖల ప్రతినిధులు యీ కమిటీలో నుందురు. ఇదిగాక ఒక కేంద్ర సలహా సంఘము ఉండును. దీనికి సైనికశాఖా మంత్రి అధ్యక్షుడుగా నుండును. ఇదిగాక ప్రతిరాష్ట్రీయ సలహాసంఘ ముండును. రాష్ట్రీయప్రభుత్వములు తమ ప్రాంతములఖర్చును తామే భరించుటకు అంగీకరించినయెడల కేంద్ర సంస్థ యొక్క ఖర్చును కేంద్రప్రభుత్వము భరించును. ఈ సైనికశిక్షణదళములో యువకులు యువతులు తమ యిష్టానుసారముగా చేరవలెను. కాని ఆ రీతిగావారు ఐచ్ఛికముగా చేరని యెడల నిర్బంధపరిగా చేర్పించు విషయమై ప్రభుత్వమువారు యోచించెదరు.

ఈ రీతిగా విశ్వవిద్యాలయములలోను విద్యాశాలలందును యువకులకు సైనిక శిక్షణము నొసంగుటకు ఏ విధముగా సాధ్యమగునో పరిశీలించుటకు 1946 సంll లో ఒక కమిటీ ఏర్పాటు చేయబడెను. దీనికిహృదయనాథకుంజ్రూగారు అధ్యక్షులు. ఈ కమిటీ నివేదిక చాలా అమూల్యమైనది. ఈ కమిటీ నివేదికలోని సూచనలను రాష్ట్రీయ ప్రభుత్వములు ఆమోదించెను. ఇప్పుడు సైనిక శిక్షణముకై ఏర్పాటు చేయబడుచున్న దళములు చిన్నవని కొందరు ఆక్షేపించిరి. కాని ప్రారంభములో యీ సైనికదళములు ...

... శాఖా కార్యదర్శి, విద్యాశాఖ కార్యదర్శి, సైనికశాఖకు చెందిన ఆర్థికసలహాదారు భారతసైన్య సర్వసేనాధిపతి, భారతనౌకాదళ ప్రధానాధికారి, భారతవిమానశాఖాధిపతి, అనధికారసభ్యులు 7 మంది యీ సంఘమందుందురు.

ఈ ఏర్పాట్ల నన్నిటిని చేయుటకొరకై ఒక చట్టమును యీ సమావేశములో ప్రతిపాదించ దలచుకొనిరి. ఈ స్కీము ప్రకారముగా జరుపవలసిన ఏర్పాట్లను ముందుగానే సాగించి జరుపవలసినదిగా రాష్ట్రీయ ప్రభుత్వములకు ఉత్తరువులు జారీ చేయబడెను.

ఈ విధంగా సైనిక శిక్షణను ప్రజలలో విస్తరింపజేయుటవల్ల యితర దేశాల మీదకు దండెత్తుట కొరకు కాదు. మన జాతి, మనదేశము మానవకోటికి ప్రశాంతిని కోరుచున్నవి. కాని నిరపరాధులైన నిరాయుధులైన మన దేశ ప్రజలమీదకు అక్రమంగా సరిహద్దు దాటి చొరబడి దౌర్జన్యము చేయుచుండుట కండ్లార చూచుచున్నాము. ...

వాల్చంద్ విజ్ఞాపన

బ్రిటిష్ యుగంలో భారతనౌకా పరిశ్రమ

నౌకానిర్మాణ పరిశ్రమ అవసరాలు

నెహ్రూ ఉద్బోధ

జలఉష జల ప్రవేశోత్సవం

నౌకాదళంలో విరివిగా చేరవలెను

ప్రధాని నెహ్రూ ప్రబోధం

[1-వ పేజీ తరువాయి]

విశాఖపట్నం ప్రధానరేవు

సరిక్రొత్త ప్రభుత్వము

చెన్నరాష్ట్రంలో పారిశ్రామిక అశాంతి

చెన్నరాష్ట్రంలో దక్షిణాదిన కొంతకాలంగా ఉన్న కార్మిక సమ్మెలను నేను కొంతకాలంగా గమనిస్తున్నాను. ...

రేషనింగు తొలగుట

రక్షణశాఖ వ్యయం

కేంద్రశాసనసభ ఆమోదం

పశ్చిమ తీరంలో రెండు పెద్దరేవుల స్థాపన నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 13: ఈవేళ అధినివేశ శాసనసభ కొత్త బడ్జెట్‌లో రక్షణ కార్యాలకై ప్రత్యేకించబడిన గ్రాంట్లపై చర్చజరిపి, ఆ గ్రాంట్లన్నిటినీ ఆమోదించింది. చర్చలో 8 కోత తీర్మానాలు ప్రతిపాదించపడినవి. రక్షణమంత్రి సమాధానాలకు అందరూ తృప్తిపడి తమ ప్రతిపాదలను ఉపసంహరించుకున్నారు. కాని కుంజ్రూగారు మాత్రం రక్షణశాఖ సంతృప్తికరంగా పనిచేయటం లేదనీ, గాని సమర్థతను అభివృద్ధి చేయాలనీ ప్రతిపాదించిన కోత తీర్మానాలను ఉపసంహరించుకోలేదు. దాని మీదట వోటుకుపెట్టగా వీగిపోయినది.

పోర్టుట్రస్టు కమిటీల విషయంలోనూ, రేవుల అభివృద్ధి విషయంలోనూ, రవాణా మార్గాలను సరిగా నిర్వహించటాన్ని గురించీ, చర్చ జరిగినది.

కోత తీర్మానాలు

రక్షణవ్యయంలో 5 కోట్ల రూపాయల మేరకు తగ్గించవలసినదని సంతానంగారు చేసే కోత తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఈ విధంగా వాదించారు:

"రైల్వే బడ్జెట్‌వలెనే రక్షణ బడ్జెట్‌ను కూడా ప్రత్యేకంగా ఏర్పరచి వుంచవలసినది. మనం పాకిస్తాన్ సైన్యానికి మూడు రెట్ల సైన్యాన్నయినా వుంచుకోవలసి వున్నది. మనదేశ విస్తీర్ణాన్ని బట్టి, మన రక్షణశాఖ కర్తవ్యాన్ని బట్టి అది అవసరం. పాకిస్తాన్ బడ్జెట్‌లో రక్షణశాఖకు 87 కోట్లు మాత్రమే ప్రత్యేకించబడగా, మనం 186 కోట్లను ప్రత్యేకిస్తున్నాము. దీనిని బట్టి మనసైన్యం పాకిస్తాన్ సైన్యానికి 4 రెట్లు వుండవలసివున్నది. అన్ని ఉపశాఖల్లోనూ వ్యయం మితిమీరి పోయినది నేను మనబలాన్ని తగ్గించాలనను. మతయుద్ధం (జీహాద్) ఎవరైనా తలపెడితే మనం ఆత్మరక్షణ చేసుకోగలిగి వుండాలి. కాని పాదుపుగా వాడి వ్యయాన్ని తగ్గించాలి."

కుంజ్రూ ప్రతిపాదన

కుంజ్రూ గారు రక్షణశాఖ సామర్థ్యాన్ని పెంపొందించాలని ప్రతిపాదిస్తూ ఈ విధంగా మాట్లాడారు: "కాశ్మీర్ రంగంలో మొదటి 8 వారాలు మనసైన్యం ప్రశంసనీయంగా పోరాడింది. కాని తరువాత ఏమీ చేయలేకపోతున్నది. రక్షణశాఖ ఉండగిల్ప బలాన్ని అశ్రద్ధచేయటంవల్ల తగినన్ని బలాలను అక్కడికి పంపలేకపోతున్నది. కాని ఇప్పటికీ ఎంతో ముఖ్యమైన మాధోపూర్-జమ్మూరోడ్డును కంకర వేయలేదు. శ్రీనగర్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయలేదు.

"నేషనల్ కేడెట్ కోర్ కమిటీ నివేదికను ప్రభుత్వం ఆమోదించినందుకు సంతోషమే కాని దానికై ఈ బడ్జెట్‌లో ఏమయినా ప్రత్యేకించ బడినదా? సైన్యానికి సంబంధించిన పరిశోధక శాఖను అభివృద్ధి చేయటం చాల అవసరం."

పౌరసైన్యాన్ని నిర్మించాలి

జాతీయ పౌరసైన్యాన్ని నిర్మించాలంటూ పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ ఒక కోత తీర్మానాన్ని ప్రతిపాదించారు.

"బ్రిటిష్‌వారు తమ స్వలాభం కొరకు యోధజాతులు కొందరు, కొందరు కారని విభజించారు. అది సిద్ధాంతరీత్యా కాకపోయినా, ఆచరణ రీత్యా ఇంకా అమలులో వుండటం శోచనీయం. జాతీయ పౌరసైన్య నిర్మాణ పథకాన్ని తోసివేటటం చాల నిరుత్సాహాన్ని కలిగిస్తున్నది. అందులో కొంచం ఇబ్బందులు ఉన్నమాట నిజమే కాని కొద్ది ఎత్తునయినా దానిని ప్రారంభించటం అవసరం. కొండజాతుల దాడులను ప్రజలు లేట్టుకోగలగాలంటే పౌరసైన్యంతప్ప మార్గాంతరం లేదు. అదమపక్షం తూర్పుపంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో నయినా 21 సం॥ల మొదలు 25 సం॥ల వరకూ ఉన్న యువకులను సైనికశిక్షణ ఇవ్వటం అవసరం. ఈ విధంగా చేస్తే 10 లక్షల సైన్యం 25 కోట్లకు లోపల ఖర్చుతోనే తయారవుతుంది."

హుసేన్ ఇమాం గారు యుద్ధప్రచారాన్ని నిరోధించాలనీ, బడ్జెట్‌ను సరిగా పరిశీలించాలనీ అన్నారు. హెచ్. వి. కామత్ గారు, సైన్యాన్ని పూర్తిగా జాతీయం చేయాలనీ, పౌరసైన్యాన్ని నెలకొల్పాలనీ, సైన్యానికి ఆధునాతన యుద్ధపరికరాలనివ్వాలనీ, ప్రతిపాదించారు లక్ష్మీకాంత మైత్రాగారు టాంకులు, సాయుధమోటార్లు, రాడార్, వైర్‌లెస్ పరికరాలనూ, ఇతర ఆయుధ పరికరాలనూ మనదేశంలో సత్వరం నిర్మించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఓకంతోని ఆయుధ కర్మా- గారాల్లో పరిగా పనిచేసేవి ప్రస్తుతం ...ఉన్నాయని ఆయన ప్రతిపాదించాడు కర్మాగారాల్లోనూ, ప్రభుత్వశాఖల్లోనూ పంచమాంగ దళం పనిచేస్తున్నదనీ, మంచి పరికరాలను పనికిరానివాని కింద తోసివేస్తున్నారనీ, వారిని కనిపెట్టివుండాలనీ, ఆయన అన్నాడు శాస్త్రపరిశోధన చేసి, యుద్ధావసరాలైన కృత్రిమ పెట్రోలు, రబ్బరు మొదలైనవాటి నిర్మాణం, రాడార్ మొదలైన శాస్త్రీయ పరికరాల నిర్మాణం అభివృద్ధి చేయాలని ఆయన హెచ్చరించాడు.

ఫ్రాంక్ ఆంథొనీ ఉద్యోగుల నియామకంలో గల లోటుపాట్లను విమర్శించాడు. సైనిక నివేశాలను (కంటోన్మెంట్లు) ప్రత్యేకపరిపాలన ఇకముందు అవసరంలేదనీ, తగినఏర్పాట్లు చేయాలనీ ఆర్. కె. సిధ్వా అన్నాడు.

నిజాం సరిహద్దు సంఘటనలు

బి. యస్. మూర్తి గారు ఈ విధంగా అన్నారు: "బడ్జెట్‌ను ఆమోదించటానికి పభ్యులు సందేహించటంలేదు. కాని ఆ వ్యయం సక్రమంగావున్నదో లేదో వారు తెలుసుకోనగోరుతున్నారు. నిజాం సరిహద్దు ప్రాంతాల్లో ఇత్తేహాదుల్ సాయుధగూండాలతాకిడికి ప్రజలు తల్లడిల్లుతున్నారు రాష్ట్రీయప్రభుత్వాలు ఏమీ చేయలేకపోతున్నవి. ఆ సరిహద్దు ప్రజలకు సాయపడే బాధ్యత రక్షణశాఖకు లేదా?"

రక్షణమంత్రి జవాబులకు కుంజ్రూగారు తప్ప మిగిలిన వారందరూ తృప్తిపడి ప్రతిపాదనలను ఉపసంహరించుకున్నారు. కుంజ్రూగారి ప్రతిపాదనను వోటుకుపెట్టగా వీగిపోయినది.

రేవుల నిర్వహణ

రేవుల నిర్వహణాన్ని రైల్వేలనువలెనే ప్రభుత్వం స్వీకరించాలనీ, పోర్టుట్రస్టులలో మతవర్గ ప్రాతినిధ్యాన్ని తొలగించాలనీ ఉన్నిరామన్‌గారు అన్నారు. కొత్తరేవుల అభివృద్ధి విషయమై ప్రభుత్వం ఏమి నిశ్చయించినదని ఆయన అడిగారు. కృష్ణచంద్రశర్మగారు, రైల్వే రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయటం ప్రజల ఆర్థిక జీవితానికి చాలా అవసరమన్నారు. సిధ్వాగారు ఢిల్లీ రవాణాదారీ సౌకర్యాలనూ, రోహిణీకుమార్ చౌధురీగారు అస్సాం సౌకర్యాలనూ విమర్శించి కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలన్నారు.

మత్తయ్ జవాబు

ఈ విమర్శలకు రవాణామంత్రి మత్తయ్ గారు ఈ క్రింది సమాధానం ఇచ్చారు:

"రేవు నిర్వహణసంస్థల్లో (పోర్టుట్రస్టు కమిటీలు) మతవర్గప్రాతినిధ్యం లేకుండా చేయటానికి, వర్తకసంస్థలకు అధిక ప్రాతినిధ్యం ఇవ్వటానికి అనువుగా పోర్టుట్రస్టు శాసనాన్ని సవరించాలని నిశ్చయించాము. రేవు అభివృద్ధి నిపుణుల సంఘంవారు ఇచ్చిన నివేదికలో, రెండు పెద్దరేవులను స్థాపించాలని చేసినసూచనను ప్రభుత్వం ఆమోదించింది. ఒకటి కథియావాడ్ తీరంలోనూ, మరొకటి గోవా, కొచ్చిన్‌లమధ్య, వుండగలవు. రోడ్లు మొదలైనవాటిని సరిగా వుంచే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం వహించి రాష్ట్రప్రభుత్వాల ద్వారా జరిపిస్తుంది. సెంట్రల్ రోడ్ ఫండు నుంచీ, ఇతర గ్రాంట్లమూలంగానూ రాష్ట్రప్రభుత్వాలకు సహాయంచేస్తుంది."

ప్రతిపాదనలన్నీ ఉపసంహరించుకోబడి ఆ గ్రాంట్లన్నిటికీ శాసనసభ ఆమోదించింది. శాసనసభ తిరిగీ సోమవారం నాడు సమావేశమవుతుంది.

"జునాఘడ్‌ను సౌరాష్ట్రంలో కలిపివేయాలి"

జునగడ్, మార్చి 12: జునగడ్ సంస్థానమును వెంటనే సౌరాష్ట్ర సమూహంలో సమైక్యం చేయవలెనని కోరుతూ జునగడ్ ప్రజామండలి నేడొక తీర్మానంచేసింది. వెంటనే సమైక్యం చేయలేకపోతే అధమం తాత్కాలికంగానైనా సౌరాష్ట్ర ప్రభుత్వపు ప్రతినిధి జునగడ్ పరిపాలకుడుగా నియమింపబడవలెననీ, అది గాకపోతే జునగడ్ స్థానిక ప్రజాప్రతినిధులకైనా పరిపాలన ఒప్పగించవలెనని ఈ తీర్మానంలో సూచింపబడింది.

ఆంగ్లో ట్రాన్స్‌జోర్డాన్ సంధి ఒడంబడిక

ఇంగ్లాండు ట్రాన్స్‌జోర్డాన్ ప్రభుత్వాలమధ్య కొత్తగా కుదిరిన సంధి ఒడంబడికపై సోమవారంనాడు ఎమ్మెన్‌లో సంతకాలు జరుగుతాయని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

అబ్దుల్లాపెడల సిక్కుల విశ్వాస ప్రకటన

జమ్మూ, మార్చి 11: కమ్మూ కాశ్మీరు ప్రధానమంత్రి షేక్ అబ్దుల్లాలోను, మహారాజా చేసిన రాజ్యాంగ సంస్కరణలలోను తమ సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటిస్తూ కాశ్మీరు సిక్కుజాతీయులు నేడు రెండు తంతివార్తలను పంపారు.

ఐక్యరాజ్యసమితిలో జెక్ ప్రతినిధి పదభ్రష్టత

కమ్యూనిస్టు అధికారాన్ని విమర్శించినదానికి ఫలితం

లేక్‌సక్సెస్, మార్చి 13: ఐక్యరాజ్య సమితిలో జెకోస్లావేకియా తరఫున శాశ్వత ప్రతినిధిగావున్న జాన్‌పాపనెక్‌ను డిస్మిస్ చేస్తూ జెక్ ప్రభుత్వం ఈవేళ కేబుల్‌ను పంపింది. ఫిబ్రవరి 20 తేదీన జెకోస్లావేకియాలోని పాతప్రభుత్వాని బలం ఉపయోగించి కూలదోస్తానని రష్యా బెదిరించినదనీ, దానిని భద్రతామండలి విచారించాలనీ ఇతడు చేసిన ప్రకటనకుపట్టి జెక్ ప్రభుత్వం ఈచర్య తీసుకున్నది. ఇతడు కమ్యూనిస్టులు అధికారంలోకి రావటాన్ని విమర్శిస్తూ ప్రకటనచేయగానే, ఛిలీప్రభుత్వం ఆ ప్రకటనను సమర్థించి, ఈ సందర్భంలో రష్యా ప్రమేయాన్ని గురించి విచారించాలని భద్రతామండలికి బుధవారంనాడు ఒక నివేదిక అందజేయాలని నిశ్చయించింది. ఛిలీప్రభుత్వనిర్ణయం తెలిసిన 24 గంటలలో పాపనెక్ డిస్మిస్ చేయబడ్డాడు.

జాన్ పాపనెక్ ఇదివరలో ప్రెసిడెంట్ బెనెష్‌కు పార్లమెంటరీ కార్యదర్శిగా వుండేవాడు. 1939 లో, జర్మన్ ఆక్రమణ అనంతరం స్వతంత్ర జెక్ ఉద్యమానికి అమెరికాలో తోడ్పాటును సంపాదించేందుకు బెనెష్ ప్రతినిధిగా ప్రచారం చేయటానికి నియమించబడ్డాడు. 1946 ఆగస్టు నుంచి, ఇతడు ఐక్యరాజ్యసమితిలో జెకోస్లావేకియా ప్రతినిధిగా ఉంటున్నాడు.

జాన్ మాజరిక్ అంత్యక్రియలు

ప్రేగ్, మార్చి 13: జెక్ ప్రజలందరి అత్యంత ప్రేమాస్పదుడయిన జాన్‌మాజరిక్ (ఆత్మహత్యచేసుకున్న విదేశాంగ మంత్రి) అంత్యక్రియలు ఈవేళ ఎంతో వైభవంగా జరిగినవి. సాయంత్రం 6-15 లకు, జెకోస్లావాక్ రిపబ్లిక్ నిర్మాత, జాన్‌మాజరిక్ తండ్రి, అయిన థామస్ మాజరిక్‌ను సమాధిచేసిన లానీకి సెమెటరీలోనే ఈయన కూడా సమాధిచేయబడ్డారు. నిన్న సాయంత్రం నుంచే లక్షలాది ప్రజలు ఏడుస్తూ ఆయన శరీరం ఉంచబడ్డ జర్నిన్ భవనం దగ్గర మూగి, జాతీయగీతం పాడుతూ ఆయన దర్శనాన్ని కడసారిగా చేసుకున్నారు. మాజరిక్ సోదరి ఆలిస, దాదాపుమూడుశతాబ్దాల క్రిందటి పాత్రలో ఆయన శరీరాన్ని శవపేటికలో పెట్టి, జాతీయపతాకంతోనూ, ప్రెసిడెంటు బెనెష్ మొదలైనవారు పంపిన వందలకొలది పూలహారాలతోనూ అలంకరించారు శవపేటిక నడిచే దారిఅంతా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచీ వచ్చిన ప్రజలతో నిండిపోయింది. సైనికులూ, జర్మనీతో పోరాడిన జెక్ స్వతంత్రయోధులూ బారులు తీర్చి ఆయనను గౌరవించారు.

ప్రెసిడెంట్ బెనెష్, ప్రధాని గొట్వాల్డ్ ప్రభృతులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ప్రధాని మాట్లాడుతూ, "మాజరిక్ ప్రస్తుత ప్రభుత్వానికి విముఖుడుగా వుంటాడని ఆశించినవాళ్ళ ఆశలు నిరాశలయినవనీ, ఆదే పనిగా పడమటి రాజ్యాలు దూషించటంలో ఆయన సున్నిత మనస్సు గాయపడి ఆత్మహత్య చేసుకున్నాడనీ అన్నాడు. జాన్‌మాజరిక్ ఫోటోలనూ, దుఃఖసూచకమైన నల్లపట్టీలనూ ప్రజలంతా ధరించారు.

విదేశ విలేఖరులపై విమర్శ

"విదేశవిలేఖరులు మనలను గురించి చాలా అసత్యప్రచారం చేస్తున్నారు. మితిమీరి ప్రవర్తించినవారిని దేశాన్నుంచి పంపివేయటమూ, మిగిలిన వారిపై కొన్ని గట్టి చర్యలను తీసుకోవటమూ, అవసరం." అని జెక్ యూనియన్ కమిటీ పత్రిక 'మ్లాదా ఫ్రంటా' ఈవేళ సంపాదకీయంలో వ్రాసింది. జాతీయ ప్రభుత్వంలో సంగీతశాఖకు డైరక్టరుగా ఉన్న ప్రఖ్యాత మేళకర్త వాస్లావ్‌టాలిష్‌ను విద్యాశాఖామంత్రి ఈవేళ డిస్మిస్ చేశాడు. జెక్ సంగీత మేళకర్తల సంఘ కార్యవర్గం మరికొందరు ప్రముఖ మేళకర్తలను వెలివేయవలసిన నిషేధించింది.

ప్రధానమంత్రికి స్వాగత సన్నాహాలు

విశాఖపట్నం, మార్చి 2: భారత ప్రధానామాత్యులు పండిత జవాహర్లాల్ నెహ్రూగారికి స్వాగతమివ్వడానికి సకల సన్నాహాలూ జరిగినవి. రాయల్ భారత నౌకాదళానికి చెందిన 'కావేరి' 'కృష్ణ' అను చిన్న నౌకలు ప్రధానామాత్యునికి గౌరవ వందన మాచరించడానికి వచ్చినవి. చెన్నరాష్ట్ర ఆర్థిక మంత్రి బెజవాడ గోపాలరెడ్డి, లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆర్. బి. రామకృష్ణరాజు లెజిస్లేటివ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి అమ్మన్నరాజా గార్లూ, కాంగ్రెసు ప్రముఖులు పలువురూ ఈ సాయంత్రం ఇక్కడికి చేరారు. రాష్ట్ర ప్రభుత్వము 300 మంది రిజర్వు పోలీసులను బందోబస్తుకు నియమించింది. పట్నం బహుసుందరంగా అలంకరించబడింది. (స్వ. వి.)

పశ్చిమ బెంగాల్‌కు వచ్చిన శరణార్థులు

నియోగి ప్రకటనపై అఖిలచంద్రదత్త ఖండన

కలకత్తా, మార్చి 12: "తూర్పు బెంగాలునుండి పశ్చిమబెంగాల్‌కు వచ్చిన శిక్కులేని శరణార్థులందరినీ ప్రభుత్వ శరణాలయాలలోనికి చేర్చుకొంటున్నామనీ, పెద్ద మందికి ఉచితంగా ఆహారం, బట్టలు ఇస్తున్నామనీ" రక్షణాగల మంత్రి కె. సి. నియోగి నిన్న కేంద్రశాసన సభలో చేసిన ప్రకటనను ఖండిస్తూ, ఆటువంటి ప్రయత్నాలేమీ పశ్చిమ బెంగాల్‌లో జరగటంలేదనీ చావుబ్రతుకుల మధ్యనున్న లక్షలాది అమాయక ప్రజానీకానికి సంబంధించిన యిటి సమస్యలలో అతిశయోక్తులు, కల్పితోక్తులు చెప్పటం వలన ప్రయోజనంలేదని, తూర్పు బెంగాల్ అల్పసంఖ్యాకుల క్షేమరక్షకసంఘ అధ్యక్షుడు అఖిల చంద్రదత్త నేడొక ప్రకటన చేశాడు.

నౌషీరా వద్ద శత్రువ రాకల పలాయనం

అనేక కొండగుట్టలు భారతసేనల వశం

న్యూఢిల్లీ, మార్చి 12: నౌషీరాకు పశ్చిమంగా మన సైనికులు సాధించిన విజయంయొక్క వివరాలు ఇప్పటికి పూర్తిగా తెలియవచ్చాయి.

ఒక కొండగుట్టమీద వున్న శత్రువుల స్థావరమును పట్టుకోవలెనని భారత పటాలములు రెండు ఉదయాన్నే బయలుదేరినవి. ఒకటి ముందునుండి మరొకటి వెనుకనుండి శత్రువులను సమీపించగానే వారు భయభ్రాంతులై ఈశాన్యంగా పారిపోసాగారు. వారివెనుక ఆయుధాలు, మందుగుండుసామగ్రి, కంబళ్ళు, వండిన ఆహారం అన్నీ వదలి పారిపోయారు.

సుమారు 200 మంది శత్రువులు మన వారిని ప్రతిఘటించారు, కాని ఫిరంగి గుండ్లకు నిలువలేక పలాయనం చిత్తగించారు. ఈ సంఘటనలో 60 మంది శత్రువులు మరణించారు, మన సైనికులలో ఎవరికీ ప్రాణాపాయం కలుగలేదు.

ఈ విజయం పొందిన అనంతరం భారత సైన్యాలు అంతవరకూ శత్రువు లాక్రమించుకొన్న అనేక గ్రామాలను విడిపించారు. ఈ గ్రామాలలో అనేక విషాద గాథలు బయటపడినవి. ముస్లిముస్త్రీలను బలవంతంగా ఇక్కడనుండి పాకిస్థాన్‌కు దుండగీండ్రు పంపించారట. గ్రామస్థుల ఆహారధాన్యాలను తామే లాక్కున్నారట. కాంతి అనేది లేకుండా చేశారట

భారతసైన్యాలు విడిపించిన ఒక గ్రామంలో శత్రుసైనికులు భోజనశాలగా ఏర్పాటుచేసుకున్న ఒక ఇంటి గోడకు "పంజాబీముస్లిమ్ హోటల్" అనే ఒక బోర్డు ఉన్నది. దుండగీండ్రు పారిపోతూ, దీనిని తొలగించటం మరచిపోయారు.

వర్ధాలో హరిజన-బ్రాహ్మణ వివాహం

వధువు రామచంద్రరావుగారి కుమార్తె

వర్ధాగంజి, మార్చి 13: అర్జున్‌భాయ్ అను హరిజన బాలునికిని శ్రీమతి కుమారీ మనోరమ సుశీలారావు అను బ్రాహ్మణ బాలికకును నేడు సేవాగ్రాంలో కస్తూర్బా నివాసము యెదుట వివాహము జరిగెను వధువు ఆంధ్రనుండి వచ్చిన పూర్వాచార పరాయణులగు బ్రాహ్మణుడు శ్రీ రామచంద్రరావు - కుమార్తె. వీరు ఏ. ఐ. సి. సి. కార్యాలయములో పనిచేయుచున్నారు.

సేవాగ్రాం ఆశ్రమవాసులలో ప్రముఖుడగు శ్రీ మున్నాలాల్ షాగారు వధూవరులను వివాహమహోత్సవము చూడవచ్చిన వారికి పరిచయము చేయుచు, ఈ వివాహమును గాంధిమహాత్ముడు యేర్పాటుచేసియుండెననీ, ఆయన సమక్షమునసే ఈ వివాహము జరుగవలసియుండెనని చెప్పిరి. వధూవరులలో నొకరు హరిజనులైయున్నట్టి దంపతులకు తన ఆశీర్వాదము లభ్యమగునని రెండుసంవత్సరముల క్రిందట మహాత్ముడు ప్రకటించియుండెను. బ్రాహ్మణ బాలిక హరిజనుని వివాహమాడుట కిది ప్రథమమైయుండ నోపు. శ్రీ ప్రభాకర్‌జీ వివాహము జరిపెను. 20 నిమిషములలో వివాహతంతు పూర్తియయ్యెను. సేవాధర్మమును త్యాగధర్మమును చేపట్టు ప్రతిజ్ఞను దంపతులు గైకొనిరి. ఠాగూరు రచించిన జనగణమనగీతం గానములో వివాహము పూర్తియయ్యెను

శ్రీ 8-30 కు పండిత నెహ్రూ ఆశ్రమములోనికి ప్రవేశింపగనే నూతన దంపతులు వారిపాదములపై వ్రాలగా, వారి ఆశీర్వాదము నాకాంక్షించిరి.

(యు. ప్రె)

కాశ్మీర్‌యుద్ధం రెండుమూడు నెలల్లో సమాప్తమౌతుంది

విజయం మనదేనని అధినివేశ శాసనసభలో బలదేవ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 13: "కాశ్మీరు యుద్ధం మహా జరిగితే యింకా రెండు మూడు నెలలు జరుగవచ్చు. ఏమైనా, కాశ్మీరు గడ్డనుంచి దుండగులను నిశ్శేషంగా తుడిచివేసే టంతవరకూ మనం నిద్రపోము. కాశ్మీరు యుద్ధంలో తుదకు విజయం మనదేనని, కాశ్మీరు సంపూర్ణంగా శత్రువిముక్తం కాగలదని నేను నిస్సంశయంగా నమ్ముతున్నాను" అని భారత ప్రభుత్వ రక్షణ శాఖామంత్రి సర్దారు బలదేవ్‌సింగ్ యీరోజు అధినివేశ శాసనసభలో కాశ్మీరు యుద్ధగమనాన్నిగురించి ప్రస్తావిస్తూ అన్నాడు.

అధినివేశ శాసనసభలో "దేశరక్షణ" వ్యయాన్ని విమర్శిస్తూ సభ్యులు ప్రతిపాదించిన కోత తీర్మానాలకు సమాధానమిస్తూ సర్దార్ బలదేవ్‌సింగ్ యిట్లా అన్నాడు.

కాశ్మీర్ యుద్ధరంగంలో, భారతసైన్యాలు సంస్థానసైన్యాలు, రాయల్ ఇండియన్ విమానదళము సాధించిన పనిని, రక్షణమంత్రి ఘనంగా ప్రశంసించి నప్పుడు సభ్యులు సర్దార్ బలదేవసింగ్‌ను అభినందించారు.

ప్రాంతీయ సైన్య నిర్మాణం విషయమై మచ్చుటికిస్తూ, రక్షణశాఖ ఒక స్కీమును తయారుచేసిందనీ, యిది మంత్రివర్గ పరిశీలనకు నివేదింపబడుతుందని బలదేవ్‌సింగ్ తెలియజేశాడు. ప్రాంతీయ సైన్య నిర్మాణాన్ని యిదివరకే ప్రభుత్వం మాత్ర ప్రాయంగా అంగీకరించిందనీ, అందుచేత, రక్షణశాఖ స్కీమును ప్రభుత్వం పూర్తిగా ఆమోదించగలదని ఆశిస్తున్నట్లు బలదేవ్‌సింగ్ వెల్లడించాడు.

వచ్చే సంవత్సరంనుంచి 'రక్షణ' బడ్జెట్ ప్రత్యేకంగా శాసనసభ ఆమోదానికి ప్రతిపాదింపబడుతుందని రక్షణ శాఖ మంత్రి ప్రకటించాడు. రక్షణవ్యయాన్ని తగ్గించేటందుకు ఒక ఉపసంఘాన్ని నియమించాలని సభ్యులుచేసిన సూచనలకు సమాధానమిస్తూ సర్దార్ బలదేవ్‌సింగ్ యిలా అన్నాడు "రక్షణవ్యయానికి సంబంధించిన వివరాలను సభ్యులకు సమగ్రంగా యివ్వవలనే నా అభిలాష. కాని ప్రస్తుతఘట్టంలో రక్షణవ్యయాన్ని తగ్గించడానికి ఉపసంఘాన్ని యేర్పాటుచేయడంవల్ల కలిగే ప్రయోజనమేమీ వుండబోదని నేను అభిప్రాయపడుతున్నాను.

ఇప్పటిరక్షణవ్యయాన్ని 1938 నాటి రక్షణవ్యయానికి పోల్చిచూస్తూ సభ్యులు విమర్శించారు. ప్రస్తుతరక్షణవ్యయాన్ని 1938 నాటి రక్షణ వ్యయానికి పోల్చిచూడడంలో, అన్నివిషయాలను మనం పరిశీలించిచూడాలి 1938 లో సైన్యానికిగాను వ్యయపర్చిన మొత్తం 50 కోట్ల రూపాయలు. అప్పటికి యిప్పటిసైన్యం రెట్టింపు అయినది. సైనిక సామాగ్రి ధరలు మొదలైనవి బాగా పెరిగినవి. 1947 లో రక్షణకై వెచ్చించిన 187 కోట్ల రూపాయలు అంత యెక్కువగా కనబడదు. 1938 లో రాయల్ ఇండియన్ నౌకాదళంలో మొత్తం 8 నౌకలు, 2,218 మంది ఉద్యోగులుమాత్రమే ఉన్నారు. 1938 లో రాయల్ ఇండియన్ నౌకాదళానికి అయిన వ్యయం 90 లక్షలు రూ. లు. రాయల్ ఇండియన్ నౌకాదళంలో ఇప్పుడు 34 నౌకలు, ఉన్నాయి. 11,850 మంది ఉద్యోగులు, నావికులు ఉన్నారు. ఇప్పటి వ్యయం 5 కోట్ల రూ లు క్రూయిజర్, డిస్ట్రాయర్ల కొనుగోలుకైన వ్యయం గూడా యిందులో కలిసేవున్నది. 1938 లో మన విమానదళంలో 3500 విమానాలు మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం ఆ సంఖ్య 8,700 వరకూ పెరిగింది. భారత విమానదళాభివృద్ధికి ఎక్కువగా ద్రవ్యాన్ని వెచ్చించడంలో మనం వెనుకంజ వేయగూడదనే ప్రభుత్వ అభిప్రాయం.

ఇప్పుడు సైనికునికిచ్చే వేతనం 1938 లో యిచ్చే వేతనానికి రెట్టింపు. స్టోర్సు, ఆహారపదార్థాలకు యిప్పుడు చాలా అధికంగా ఖర్చవుతున్నది. ఈ విషయాలన్నింటిని సభ్యులు గమనించాలి అదిగాక, 1938 నుంచి యిప్పటివరకు, సైన్యానికి పూర్తిగా యంత్ర పరికరాలు సమకూర్చబడినవి. సైన్యానికి అవసరమున్న సాధనసంపత్తికి, యిప్పుడున్న సాధనసంపత్తికి యెక్కడా పోలికలేదు.

మరొక విషయం: దేశవిభజన ఫలితంగా, సైనిక శిక్షణకు సంబంధించిన అనేక సంస్థలు పాకిస్తాన్‌కు దక్కిపోయినవి. మనకు దక్కకుండాపోయిన యీశిక్షణ సంస్థలస్థానే కొత్తగా శిక్షణ సంస్థలను స్థాపించడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఆయుధోత్పత్తి కర్మాగారాలకయ్యే వ్యయంగూడా చాలా హెచ్చింది. 1938 లో మనకు ఉన్న ఆయుధోత్పత్తి కర్మాగారాలు 6, యిప్పుడున్నవి 16.

కాశ్మీర్‌యుద్ధాన్ని గురించి పండిట్ కుంజ్రూ తెలిపిన సంశయాలకు సరియైన సంజాయిషీ యివ్వడం సాధ్యంగాదు. కాశ్మీర్ యుద్ధ నిర్వాహణంలో మనం యెదుర్కొంటున్న ప్రతిబంధకాలన్నింటిని సభవారికి నేను వెల్లడించగలిగి ఉన్నట్లయితే, ప్రభుత్వం అవలంబించిన చర్య చాలా సమంచితమైనదేనని కుంజ్రూ నిస్సంశయంగా అభిప్రాయపడి ఉండేవాడు. అనతికాలంలోనే శ్రీనగర్ నుంచి సాగిపోయి బారాముల్లాను యీవారి కైవశ మొనర్చుకోగలిగిన భారతసైన్యాలు, కోహాలావరకూ ఎందుకు పురోగమించలేకపోయినవి అని కుంజ్రూ ప్రశ్నించాడు. ఒక్క కోహాలావరకు పురోగమించడమే గాదు. కాశ్మీర్ గడ్డనుండి దుండగులను మన సైన్యాలు సంపూర్ణంగా తరిమివేయగలిగి ఉన్నట్లయితే నాకన్నా ఎక్కువగా సంతోషించే వారెవరూ వుండరు. కాని బ్రహ్మాండమైన అవరోధాలను యెదుర్కొంటూ కాశ్మీర్ రంగంలో మన సైన్యాలు యుద్ధాన్ని సాగిస్తున్నాయి. ఈ అవరోధాలన్నింటిని యెదుర్కొంటూ గూడా మన సైన్యాలు ఘనవిజయాలను సాధించగలగడం నిజంగా అద్భుతమే (హర్షధ్వనులు)

అక్కడ రోడ్డునిర్మాణానికి ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యమిచ్చింది. జమ్మూ, శ్రీనగర్ విమానాశ్రయాలను, ఫక్కా విమానాశ్రయాలుగా తయారు చేయాలని మన ఉద్దేశ్యం. వాతావరణం అనుకూలంగా ఉండేటట్లుంటే వచ్చే నెలలో యీ రెండు విమానాశ్రయాలను నిర్మాణం చేయడం పూర్తి అవుతుంది.

రక్షణశాఖా కార్యదర్శి లోగడ బ్రిటన్ వెళ్ళినపుడు అక్కడ సుప్రసిద్ధ శాస్త్రజ్ఞులను పరిచయం చేసుకొని వారితో సంప్రదించాడు. రక్షణ డిపార్టుమెంటులో ఒక శాస్త్రజ్ఞశాఖను నియమించడానికి యేర్పాట్లుజరుగుతున్నాయి. సాయుధ సైన్యాల విషయంలో, యిది యుద్ధవిక్రమం గల జాతులు యిది యుద్ధవిక్రమంలేని జాతులు అనే వివక్షత యేమీలేదు. దేశసేవచేయదలచుకొన్న ప్రతివారికీ సైన్యంలో స్థానం ఉంటుంది మన ఆయుధోత్పత్తి కర్మాగారాలు మామూలుగానే పనిచేస్తున్నవి. అంతేగాని అసాధారణమైన పని యేమీ జరగడంలేదు యుద్ధనిర్వహణ యుత్పాదిక ఉత్పత్తి సా... సుమారు లక్షాపదివేలమంది కార్మికులు ఈ కర్మాగారాలలో పనిచేస్తుండేవారు ప్రస్తుతం 40 వేలమంది కార్మికులుమాత్రమే పనిచేస్తున్నారు. కార్మికులసంఖ్య యేమీ పెంచబడలేదు పోతే యుద్ధావసరం తీరిపోయినతరువాత ఉద్వాసన చెప్పబడవలసిన కార్మికులు, ప్రభుత్వ పారపరిపాలనాశాఖ నిచ్చిన ఆర్డరు పూర్తిఅయ్యేవరకూ ఉంటారు. యుద్ధానికిపూర్వం మనదేశంలో ఉన్న ఆయుధోత్పత్తి కర్మాగారాలు 6. యుద్ధకాలంలో వీటిసంఖ్య బాగా పెరిగింది. ఈ కర్మాగారాలు ఎన్ని ఉండాలో సూచించేందుకుగాను ఒక సంఘాన్ని లోగడ నియమించడమైంది. ఈ సంఘ శిఫార్సుల ననుసరించి మొత్తం అన్నిరకాల ఆయుధోత్పత్తి కర్మాగారాలు 16 మాత్రమే ఉండాలని నిర్ణయించబడింది మిగతా కర్మాగారాలన్ని ఎత్తివేయబడినవి. రైఫిల్ భాగాలు ఒక కర్మాగారంలోనూ, అనేక కర్మాగారాలలో తయారవుతాయని, ఆ యీ భాగాలుచేర్చి రైఫిల్ తయారుచేయబడుతున్నదని అనడం నిజంకాదు. రైఫిల్ పూర్తిగా ఒక కర్మాగారంలోనే తయారవుతుంది, మందుగుండు సామాను ఉత్పత్తి, విషయంలోమాత్రం, వివిధ భాగాలు వివిధ భాగాలలో తయారవుతాయి. ఇందుకు కారణంకోస్థితి, అవి ప్రేలగల ప్రమాదం.

ఆయుధోత్పత్తి కర్మాగారాలలో యుద్ధకాలంలో 600 మంది బ్రిటిష్ ఉద్యోగులు నియోగింపబడ్డారు. ఆగస్టు 15 వ నాటికి వారి సంఖ్య 120. ఇప్పుడు 80 లేక 90 మంది బ్రిటిష్ ఉద్యోగులుమాత్రమే ఉన్నారు.

బ్రిటిష్ ఉద్యోగుల స్థానే భారతీయ ఉద్యోగులను నియమించడమే ప్రభుత్వ విధానంకాని ఆయుధోత్పత్తి, మందుగుండు సామాను తయారీ, విశేషమైన నైపుణ్యంతోటి, సాంకేతిక విజ్ఞానంతోటి కూడుకొన్నది. మనం చాలా ఉత్తమ తరగతికి చెందిన ఆయుధాలను నిర్మించాలని ప్రభుత్వ లక్ష్యం. అందుచేత, అవసరమైతే విదేశాలనుండి ప్రవీణులను రప్పించడానికి ప్రభుత్వం వెనుకాడదు.

సాయుధ సైన్యాల సంఖ్యను నేను బుద్ధిపూర్వకంగానే, వెల్లడించదలచలేదు. ఇతరదేశాలు తమతమ సైన్యాలసంఖ్య ఎంతో వెల్లడించనిదే మనం మనసైన్యాల సంఖ్యను వెల్లడించగూడదని నిశ్చయించుకొన్నాను.

సంతానం: నౌకా, వైమానిక దళాల సంఖ్య వివరాలు వెల్లడించారుగదా?

రక్షణమంత్రి: అవి ఉజ్జాయింపు సంఖ్యలు మాత్రమే (నవ్వు) కృత్రిమ పెట్రోలును తయారుచేయడానికి ప్రభుత్వం ఒక స్కీము వేసింది భారతదేశాన్ని అన్ని విషయాలలో స్వయంపోషకం చేస్తూ అన్ని పథకాలను అమలుజరపాలనే ప్రభుత్వం తహతహ పడుతున్నది. కాని యితరదేశాలనుంచి యంత్రసామగ్రిని సాధించడం చాలా దుర్లభంగా ఉన్నది.

"సాయుధ సైన్యాలలోకి సమీకరణ కేవలం యోగ్యతననుసరించే జరుగుతున్నదని జాతిమత వివక్షతల కెందు స్థానం లేదని, అర్హతగలవారందరూ, ఒక్కే సంఘం నుంచి కావలసినంతగా సమీకరిస్తామని బలదేవ్‌సింగ్ అన్నాడు. "సాయుధ సైన్యాల సమీకరణవిషయంలో మత తత్వాన్ని నేను సహించను" యని సర్దార్ బలదేవ్‌సింగ్ అన్నాడు.

నెల్లూరు విద్యుచ్ఛక్తి కేంద్రం

ప్రభుత్వ రవాణా కార్యక్రమంపై ప్రశ్నలు

చెన్నపట్నం, మార్చి 13. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య, నేడు అసెంబ్లీలో నెల్లూరులో స్థాపించనున్న విద్యుచ్ఛక్తి కేంద్రం (థర్మల్ స్టేషన్) నిర్మాణంపై అడిగిన ప్రశ్నకు, మంత్రి భక్తవత్సలంగారు, త్వరలోనే నిర్మాణం ప్రారంభమవుతుందని చెప్పారు. మూడేళ్లలోగా ఈ స్టేషన్ పని చేయ ప్రారంభించవచ్చును. [illegible] ఈ కేంద్ర నిర్మాణానికి దాదాపు రు. 101 లక్షలు ఖర్చు అవుతుంది. 10 ఏళ్లలో [illegible] జిల్లాలు పరిపడే నిర్మాణాలు [illegible] పూర్తి అవుతవి. [illegible]

[illegible]

ప్రభుత్వమే నడుపుతారు. ఈలోగా ఏ వ్యక్తికి కొత్త సర్వీసులు ప్రారంభించటానికి అనుమతి ఇవ్వరు. తాత్కాలికంగా అయితే ఇపాడు మద్రాసులో మొత్తం 300 బస్సులు ఉంటాయి. అందులో 40 బస్సులు, [illegible] ఉపయోగించటానికి, నిలవలో ఉంచుతారు. [illegible] మంత్రిగారన్నారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణ: కార్యక్రమం పూర్తి [illegible] పూర్తి చేయరాదా?

మంత్రి: దానికి అనేక చిక్కులున్నాయి. [illegible]

శ్రీ నాగప్ప: [illegible] ప్రారంభించే [illegible]?

మంత్రి: అట్లా [illegible] ఆలోచిస్తాము.

శ్రీ రాజమన్నారుశెట్టి: ప్రభుత్వం [illegible] ప్రకటన చేశారా?

మంత్రి: ఆ ప్రశ్న ఉదయించదు.

శ్రీ రాఘవయ్య: మోటారు [illegible] జనరల్ మోటార్స్ కంపెనీవారు రూ 6000—[illegible] కంపెనీవారు రూ 8000 తీసుకుంటామని [illegible]

[illegible]

తెలియచేయబడిందని చెప్పారు. [illegible] అధికారులు అడిగినంతా [illegible] అదనంగా మలేరియా నివారణకు చెయ్యాల్సిన కార్యక్రమాల్ని ఆలోచిస్తున్నారు.

శ్రీ నాగప్ప: మందుల ఖర్చును కొంత వరకు జిల్లాబోర్డు భరించాలనే నియమం లేకుండా, ప్రభుత్వమే మందుల భారాన్ని వహించదా?

మంత్రి: డబ్బు ఇవ్వగలిగిన బోర్డులు కొంత ఖర్చును భరించుకోవాలని నిర్ణయించాము.

నందికొట్కూరు ఫిర్కా సప్లయి ఆఫీసర్

శ్రీ శివశక్తి వి. కటుసుబ్బయ్య, కర్నూలు జిల్లా, నందికొట్కూరు, [illegible] ఫిర్కా సప్లయి ఆఫీసర్‌పై ఆరోపణలు చేస్తూ ఏవైనా విన్నపాలు వచ్చాయా అని అడిగారు. [illegible] 31-12-47 నాడు శ్రీ [illegible] సుబ్రహ్మణ్య శాస్త్రి, రామసుబ్బయ్య, సుబ్రహ్మణ్య [illegible] ఒక విజ్ఞప్తి చేయబడినదని [illegible] 19-9-47 [illegible]

[illegible]

చెన్నసగరంలో ధాన్యం నిలవ

5 వారాల సరుకు ఉన్నది

మదరాసు, మార్చి 12: మార్చి 6 వ తేదీతో అంతమైన వారంలో చెన్నరాజధాని నుండి 36828 టన్నుల ధాన్యం సేకరించబడెను. అంతకు పూర్వం వారంలో 40693 టన్నుల వసూలై యుండినది. ఇట్లు ధాన్యసేకరణ [illegible]

గుంటూరులో ధాన్య సేకరణ 614 టన్నులు, కృష్ణాలో 1996 టన్నులు, [illegible]జారులో 349, తంజావూరులో 666 టన్నులు తగ్గెను.

తూర్పు గోదావరిలో 1191 టన్నులు, పశ్చిమ గోదావరిలో 1643 టన్నుల ధాన్యం వెనుకటి వారంలోకంటె ఎక్కువగా సేకరణ అయినది.

ధాన్యసేకరణ తగ్గినను ధాన్య నిలవ మాత్రం వెనుకటి వారంలోనుండి 262492 టన్నులనుండి యీవారంలో 280669 టన్నులకు పెరిగెను.

మదరాసు నగరంలో 10000 టన్నుల నిలవ అనగా దాదాపు 5 వారాలకు సరిపోవునంత యున్నది.

శ్రీ రాఘవయ్య: కర్నూలు జిల్లాలో అధిక [illegible]

మంత్రి: ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ సంజీవరెడ్డి: [illegible] 24 [illegible]

శ్రీ నాగప్ప: [illegible] ప్రభుత్వ మేమి చేస్తోంది?

మంత్రి: కర్నూలు జిల్లా మలేరియా నివారణశాఖ ఉన్నది.

ప్రశ్న: నంద్యాల హాస్పిటల్ [illegible] ప్రత్యేకిస్తారా?

మంత్రి: ఆలోచిస్తాము.

[illegible]

రేషను తొలగింపు

మార్చి 14 వ తేదీనుండి శ్రీకాకుళం మునిసిపాలిటీ పరిసరాలు, అనకాపల్లి, అనకాపల్లి మునిసిపాలిటీ పరిసరాలు భీమిలి పట్నం మునిసిపాలిటీ పరిసరాలలో రేషనింగు రద్దుచేస్తూ ప్రభుత్వం ఉత్తరవు చేసినది.

గాంధీజీ చిత్రపట ఆవిష్కరణము

[illegible]

మహాత్మకు శ్రీ ప్రకాశంగారని తిరుమలరావుగారన్నారు.

అధ్యక్షుడు శ్రీ జగన్నాథం, ప్రకాశంగారికి [illegible] తెలిపారు. [illegible] జగన్నాథంగారు [illegible] ఇచ్చారు.

ప్రకాశంగారి చిత్రాన్ని రచించిన శ్రీ వి. నరసింహమూర్తికి విద్యార్థులు నూరు రూపాయలను ఇచ్చి సత్కరించారు. శ్రీ వెంకటరమణగారి వందనాలతో కార్యక్రమం ముగిసింది.

మద్రాసు యూనివర్సిటీ పరీక్షలు

చెన్నపట్నం, మార్చి 11: మద్రాసు యూనివర్సిటీ పరీక్షలకు వెళ్లే విద్యార్థులు [illegible] 1948 ఫిబ్రవరి 10, 17 తారీకుల ఫోర్ట్ సెంట్ జార్జి గెజెట్‌లను చూసుకోవచ్చు. [illegible]

ఆరోగ్య శాఖ

[illegible]

"జనసామాన్యంలో చైతన్యం కలిగించాడు"

[illegible]

విదేశీయ పరిపాలనకు [illegible]

నీలగిరిలో 659 పట్టాలు జారీ

[illegible]

నంద్యాల ఆసుపత్రి

[illegible]

ఎక్సైజు డిమాండు

మదరాసు అసెంబ్లీలో చర్చ

మదరాసు, మార్చి 13: మదరాసు అసెంబ్లీ యీ దినం స్పీకరు శ్రీ జే. శివషణ్ముగం పిళ్లెగారి అధ్యక్షతను సమావేశమైనపుడు ప్రశ్నల వేళ ముగియగానే సలాంగారు కొన్నాళ్లలో ప్రశ్నోత్తరాల వేళలో అధ్యక్షుడు ప్రశ్నలు వేయవలసిన సభ్యులెవరైనా సైడ్ హాజరగు నప్పుడు అవలంబించే పద్ధతి విషయమై పలికిన మాటలు అసెంబ్లీ గౌరవమునకు తగినట్లుగా లేదని తాను చేసిన విమర్శ వాక్యాలను కొన్నాళ్లు అధ్యక్షుడు వ్రాసిన లేఖ పురస్కరించుకొని ఉపసంహరించుకొనిరి. కొన్నాళ్లు అధ్యక్షుడు తాను అసెంబ్లీ పద్ధతిని చులకన చేసే నభిప్రాయమేమీ పలుకలేదనియూ, సలాంగారు చేసిన ఆరోపణ ఉపసంహరించవలెననియూ కోరుతూ లేఖలో వ్రాసినది స్పీకరు చదివి వినిపించెను. అధ్యక్షుని కోరికమీద సలాంగారు పైన తెలిపినట్లు తాను చేసిన విమర్శవాక్యములను ఉపసంహరించుకొనిరి.

అటుపైని శ్రీ యన్. సంజీవరెడ్డిగారు కొందరు ముస్లింసభ్యులు స్వతంత్రసభ్యుల [illegible]

[illegible]

ఎక్సైజు డిమాండు

[illegible]

కొనలేనిది అంధుకు నిషేధముగా అవలంబించే ఉద్యోగులు ప్రాగుడుకు అలవాటు పడినవారుగా నుండరాదనిరి. అట్టివారు లంచాలు తీసుకొనేవారుగా కూడా నుండరాదనిరి. రజాఖాన్ గారి కోత ప్రతిపాదనను బలపరుస్తూ మద్యనిషేధ కార్యము ప్రజలకు మంచిదనే తలంపుతో ముస్లింలీగు వారుకూడా యీ కార్యమునకు సమ్మతినిస్తున్నారనియూ, ప్రజాభిప్రాయం కూడా యిందుకు సుముఖంగానున్నందున రాష్ట్రం మొత్తంమీద మద్యనిషేధమును అమలుపరచుట కష్టంకాదనిరి. మద్యనిషేధం జయప్రదము కావటానికి తగుమైన కట్టుదిట్టములు మాత్రం చేయవలసియున్నదనియూ, అట్టిచర్యలను కఠినముగా తీసుకొంటే తప్ప, దొంగసారాయం తయారుచేయువారిని నిరోధించుట కష్టమనియూ పలికిరి.

శ్రీ నటేశమొదలియారు మాట్లాడుతూ మద్యనిషేధంవల్ల విశేష ఆదాయము ప్రభుత్వం గోల్పోవుచున్నదనియూ ప్రస్తుతస్థితిలో [illegible]

[illegible]

.ంస్కరణ చాలా అవశ్యక మనిరి. మద్యనిషేధ కార్యము సరిగా అమలుపరిచే శాధ్యత అన్ని జిల్లాలలో పూర్తిగా పోలీసులకే ఒప్పచెప్పవలెననిరి.

శ్రీ కల్లూరు సుబ్బరావుగారు మద్యనిషేధము యీ సంవత్సరం రాష్ట్రం మొత్తంమీద పూర్తిగా అమలుజరగనున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాననిరి. మద్యనిషేధ కార్యము విజయవంతముగా అమలు జరగవలెనంటే యీ పని పోలీసులకు పూర్తిగా వదిలివేయవలెను. తాడిపత్రి సమీపములో కొన్ని గ్రామాలలోను కడపలో పలు గ్రామాలలోను దొంగ సారాయము వండేవని వినికిగా జరుగుచున్నవి. ఈ కేసులు పట్టుకోవటానికి ఒక ప్రత్యేక పోలీసు సిబ్బందిని నియమించి దాని ఖర్చులను యీ కేసులు జరిగే గ్రామాలవారిమీద సమష్టి జుర్మానా క్రింద వసూలుచేయవలెను. మద్యనిషేధ ప్రచారము సంఘ సంస్కరణాభిమానులకు ప్రజాసేవకులకు ఒప్పగించి వారికి కొంతసొమ్ము యిచ్చియైనా ప్రోత్సహించవలెనని కోరిరి. ఈ కార్యము ఈ సక్రమ పద్ధతులలో జరిగితే మద్యనిషేధము తప్పక జయప్రదమగుననిరి.

శ్రీ ఆనందన్ నంబియార్ మద్యనిషేధ కార్యక్రమం మంచిదే అయినప్పటికీ, కలు [illegible]

[illegible]

యిక్కడేగాదని బేగం అమీనుద్దీన్ గారు సూచించిరి.

[మంత్రి డేనియల్ థామస్: ప్రభుత్వానికి మతవిభేదాలతో సంబంధంలేదు కావున అట్టి సూచనను అనుసరింప వీల్లేదు.]

మంత్రిగారు మద్యనిషేధ కార్యములకు ప్రతిబంధకములేనందువలన ప్రజలు టీపికల్లు తయారు చేసుకొనేందుకు అవకాశం లివ్వబడుననియూ, వృత్తి గోల్పోయిన కల్లుగీత గాండ్రకు పలువిధములైన పరిశ్రమలలో పనులు కల్పించుటకు ప్రయత్నాలు జరుగుచున్నవనియూ, యిప్పటికి 20 వేల మందికి పనులు కల్పింపబడినవనియూ చెప్పి బేగం అమీనుద్దీన్ గారు తన కోత ప్రతిపాదనను ఉపసంహరించుకోవలెనని కోరిరి. బేగం అమీనుద్దీన్ గారు కోత ప్రతిపాదనను ఉపసంహరించిన మీదట సభవారు ఎక్సైజు డిమాండు మొత్తమును ఆమోదించిరి.

మోటారుబండ్లచట్టం డిమాండు

మంత్రి డేనియల్ థామస్ గారు మోటారుబండ్లచట్టం డిమాండు క్రింద యీ 818500 గ్రాంటు కోరుతూ ప్రతిపాదనగావించిరి. మోటారుబండ్లచట్టం ప్రకారం మొదట 20 బస్సులు నడుపగల వారికే లైసెన్సు యివ్వబడు ఆచారం ఉండేది. అట్టి పద్ధతి మూలమున ప్రజలకు పలవిధ [illegible]

[illegible]

ముగుగా జిల్లాలోని రవాణా జాతీయం చెయ్యబడ్డ[illegible] జిల్లాల ప్రజలు [illegible]

[illegible]

శ్రీ రామాశ్రీ చెట్టియార్ డిమాండును బలపరచిరి.

[illegible]

మంత్రి ప్రత్యుత్తరము

[illegible]

కంపెనీలకు అద్దెలు దొంగ్చి సాధ్యమైనంత తొందరగా వారు బస్సులను స్వాధీనం చేయనట్లు ప్రభుత్వంవారు వారిని నిర్బంధిస్తున్నారనిరి. బస్సులు తయారుకావడం అలస్యమగుచున్నది కావున బస్సుసర్వీసులకు జాతీయమునకు స్కీము అనుకొన్నంత తొందరగా సాగకున్నదనియూ, ప్రజలు సానుభూతితో సహకరిస్తే యీ ప్రయత్నము శీఘ్రముగా సాగి ప్రజలకు సౌఖ్యము [illegible] కలుగునని చెప్పి కోత తీర్మానం ప్రతిపాదించిన సభ్యులు తమ ప్రతిపాదనను ఉపసంహరించుకొనవలెనని కోరిరి.

ఇబ్రాహీముగారు కోత ప్రతిపాదనను ఉపసంహరించుకొన్న తరువాత అసలు డిమాండు ఆమోదింపబడెను.

అంతటితో స్పీకరుగారు సభను సోమవారం ఉదయం 11 గంటలవరకు వాయిదా వేసిరి.

నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

1948 సంవత్సరం మార్చి 15 వ తేది మొదలు ఆరక్కోణం – రేణిగుంట సెక్షనుపై, ఈ క్రిందనుదహరించిన ప్యాసింజరు రైళ్ళు తిరుపతి వరకు నడుపుబడును.

ఈ దిగువ ప్యాసింజరు ట్రెయినులు ఆగును:—

			గం ని
తమకు	నెం. 25	పోక	13-56
	నెం. 26	పోక	10-49

నోటీసు

నెల్లూరు సబ్ కోర్టులో

I. A. 27/48. O S 8/48.

Between

వాదులు:—1 సుంకు నారపరెడ్డి వగైరాలు.

ప్రతివాదులు:—1. అదిపాల వెంకట నర్సారెడ్డి వగైరాలు.

ఈ దావాలోని 4 మొదలు 32 ప్రతివాదులకు కోవూరు తాలూకా చెన్నూరు గ్రామ కాపురస్థుల తరఫున ప్రతినిధులుగా దావా వేయుటకు పర్మిషన్ యివ్వవలెనని వాదులు ఈ పిటిషన్ పెట్టుకొన్నారు. సదరు పిటిషన్ నోటీసుకుగాను తే 18-3-48 దికి వాయిదా వేయబడి యున్నది ఇందుకు ఆక్షేపణ చేయువారు ఆ తేదీన హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పరిశీలనముగ తీర్మానించబడును.

పి. అదినారాయణమూర్తి,
ప్లీడరు, నెల్లూరు.

గుంటూరు డి. మ్యు. కోర్టులో

O. S. 300/34, E. P. 1027/44, E. P. 588/1947.

పిటిషనరు (డిక్రీహోల్డరు):— కొండా రామిరెడ్డి.

జడ్జిమెంటు డెటరు:-చిప్పర్ల వెంకటప్పయ్య

ఈ నెంబరు వారంటు దరఖాస్తు దాఖలా పిటిషనుకు రావలసిన మొత్తమునకు పరిపోను జడ్జిమెంటు డెటర్కుగాను యీ కోర్టులో యీ నెంబరులో నిల్వవున్న మొత్తమును జమచేయమని డిక్రీహోల్డరు వారంటు దరఖాస్తు దాఖలు చేయగా, జడ్జిమెంటు డెటరు ఆక్షేపణల నిమిత్తం వాయిదా తే 28-3-48 దికి వేసినారు, కనుక ఆక్షేపణలున్న యెడల ఆరోజు ఉదయం 10 గంటలకు హాజరై తెలుపుకోవలసినది. లే యెడల పరోక్షమందు తీర్మానించబడునని తెలుసుకునేది

(సం) కె. వెంకటరెడ్డి,
అడ్వొకేట్.

ప్రకటన

ఆయిల్ మిల్ యజమానులకు

మనవి

అరిగిపోయిన మీ యెక్స్ పెల్లరు విడిసామానులన్ను 20 సంవత్సరములనుండి అనుభవముగలవారిసలహాలతో కొత్తసామానులతో సమానముగా పనిచేయునట్లు వెల్డింగ్, టర్నింగుచేయించి కేస్ హార్డినింగ్ చేంపరుయిచ్చి సకాలములో సప్లయి చేయగలము ధరలు చాల సరసముగా నున్నవి. ఒకసారి మీ పాతసామానులను మాకు పంపి మా పనితనము చూచిన మీకే తెలియగలదు.

ఈశ్వర ట్రేడింగ్ కంపెని,
బెజవాడ.

కాకినాడలో గవర్నరు దంపతులు

పురపాలకసంఘ సన్మానం

కాకినాడ, మార్చి 11 : నేటిమధ్యాహ్నం గవర్నరుగారు స్పెషల్ ప్యాసింజరు ట్రెయిన్లో విచ్చేసిరి. అక్కడ శ్రీ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారు గవర్నరుగారికి స్వాగత మిచ్చిరి.

తర్వాత గవర్నరు దంపతులు స్టేషన్ నుండి మునిసిపల్ ఆఫీసుకు మోటారుమీద బయలుదేరిరి. దారిలో పి. సత్యం చిత్తూరి రంగయ్య, బస్వా సన్యాసిరావుగార్లు గవర్నరు దంపతులను పుష్పమాలాలంకృతులుగ చేసిరి. ప్రావిన్షియల్ రెడ్‌క్రాస్ ఫండుకుగాను రంగయ్యగారు రు 116 లను, సన్యాసిరావుగారు రు 1000 లను విరాళమిచ్చిరి. మునిసిపల్ ఆఫీసువద్ద గవర్నరుగారికి పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఇంటి సీతాపతిరావుగారు స్వాగతమిచ్చిరి తర్వాత సీతాపతిరావుగారు గవర్నరుగారికి స్వాగతపత్రము సమర్పించిరి. ఈ మునిసిపాలిటీ నిరోడు పూర్వము చాలకాలము నుండెడివనీ యుద్ధకాలంలో మిలిటరీ రవాణాలద్వారా పూర్తిగా పాడైపోయినవనీ, యీ ప్రస్తుతం ప్రభుత్వం మునిసిపాలిటీకి ఏమీ ముదరా యివ్వలేదనీ పత్రములో తెలియజేయబడెను. మునిసిపాలిటీ ఎక్కువ సౌకర్యములు కలుగజేయుటకు ప్రభుత్వము తోడ్పడవలసిందని, పత్రములో కోరబడెను. గవర్నరుగారు స్వాగతపత్రమునకు సమాధానమిచ్చుచు, యీ మునిసిపాలిటీ మిగతా మునిసిపాలిటీల కంటె విశాలమైన రోడ్లతోను, ఉత్తమమైన ఆస్పత్రితోను, కళకళ లాడుచున్నదని చెప్పిరి, పత్రములో కోరబడిన విషయములను మంత్రివర్గ దృష్టికి తెచ్చెదనని చెప్పిరి. రాష్ట్రంలో దీనుల సౌకర్యార్థం ఏర్పాటు చేయబడిన ప్రావిన్షియల్ వెల్ఫేర్ ఫండుకు అందరూ తమకు తోచిన విధంగా విరాళమివ్వవలెనని గవర్నరుగారు విజ్ఞప్తిచేసిరి. రాష్ట్రంలో దక్షిణ ప్రాంతంవారు ధాన్యములేక ఎమిత యిబ్బంది పడుచున్నారనీ, వారిని కటకటపాలు పడకుండా రక్షించుటకుగాను యీ జిల్లాలోని రైతులందరు తమ కుటుంబాలకు మిగిలిన ధాన్యమును వెంటనే విడుదల చేయవలసిందని విజ్ఞప్తిచేసిరి.

నేటి ఉదయం గవర్నరు సతీమణి గొడ్తాకలోని మహిళా యోగక్షేమ సదనమును దర్శించెను. తర్వాత కాకినాడ పెద్ద ఆస్పత్రిని సందర్శించెను. అక్కడ జిల్లా సర్జను శ్రీ కె. మాధవమీనన్, డాll జా. కేబాయ్ గార్లు గవర్నరు సతీమణిగారికి స్వాగతమిచ్చిరి. గవర్నరు సతీమణి ఆస్పత్రిలోని వివిధవార్డులు దర్శించి యీ ఆస్పత్రి రాష్ట్రంలో కల్లా ఉత్తమమైనది కాకపోయినప్పటికి ఉత్తమమైన వాటిల్లో ఒకటని ప్రశంసించెను. పసిపిల్లలవార్డు చాల చిన్నదిగా నున్నదనీ, దానిని పెంచవలసిందనీ సలహా యిచ్చెను. తర్వాత గవర్నరు సతీమణి ప్రావిన్షియల్ రెడ్‌క్రాస్ ఫండు జిల్లా కమిటీ ఉద్యోగస్థుల మీటింగునకు హాజరయ్యెను, శ్రీపాద రామమూర్తిగారు స్వాగతమిచ్చిరి. జిల్లాలో యింతవరకు రు 23800-లు వసూలైనవనీ, దానిలో రు 27000 లను ఖర్చుపెట్టినామనీ. వి. వి. కె. రంగాచారిగారు గవర్నరు సతీమణికి తెలియజేసిరి. కమిటీ సభ్యుల కృషిని గవర్నరు సతీమణి ప్రశంసించెను. మధ్యాహ్నం గవర్నరు సతీమణి స్త్రీల క్లబ్బును దర్శించెను. (స్వ. వి)

రాజమండ్రిలో గవర్నరు దంపతులు

రాజమండ్రి, మార్చి 11: గవర్నరు దంపతులు సపరివారంగా గతరాత్రి కాకినాడనుండి యిక్కడకు వచ్చిరి. నేటి ఉదయం గవర్నరుగారు యిక్కడకు 4 మైళ్ళ దూరంలో నున్న కేంద్ర ప్రభుత్వ పొగాకు పరిశోధక కేంద్రమును సందర్శించిరి శ్రీ బి. ఎన్. కదమ్‌గారు గవర్నరుగారికి స్వాగతమిచ్చి కేంద్రంలో జరుగుచున్న పరిశోధన వివరములను తెలియజేసిరి. అక్కడనుండి గవర్నరుగారు గోదావరి సెంట్రల్ జైలు అప పెటివు ప్రోడ్స్ కార్యాలయమును సందర్శించిరి. శ్రీ సత్యనారాయణగారు, శ్రీ బాలకృష్ణయ్యగారు, శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు గవర్నరుగారికి స్వాగతమిచ్చిరి. గవర్నరుగారు కార్యాలయమువారు సమర్పించిన స్వాగతపత్రమునకు సమాధానమిచ్చుచు రాష్ట్రంలో సహకారోద్యమము యింత త్వరిత గతిని వృద్ధిజెందుటకు కారణం సహకార ఉద్యమములో నున్న ఉత్తమ విధానమే నని చెప్పిరి. పత్రములో కోరబడిన విషయములను మంత్రుల దృష్టికి తెచ్చెదనని చెప్పిరి అక్కడనుండి గవర్నరుగారు జిల్లా పారిశ్రామిక మ్యూజియమును సందర్శించిరి. అనంతరం గవర్నరుగారు ట్రెయినింగు కాలేజి, మద్రాసు విశ్వవిద్యాలయ తత్వశాస్త్రాధ్యక్షులైన డాll మహదేవన్‌గారి అధ్యక్షతన జరిగిన జిల్లా తత్వశాస్త్ర మహాసభను ప్రారంభించుచు యిట్లు ఉపన్యసించిరి:

అనేకమంది మేధావులూ, పండితులూ

వీరేశలింగం శతవార్షిక వర్ధంతి

డాll సర్వేపల్లి రాధాకృష్ణగారి సందేశం

రాజమండ్రి, మార్చి 10: వీరేశలింగం పంతులు శతవార్షిక వర్ధంతి నిర్వాహక సంఘమునకు డాll సర్వేపల్లి రాధాకృష్ణగారు క్రింది సందేశమును పంపిరి.

"రాజకీయ స్వాతంత్ర్యమును సంఘ సంస్కరణకు వినియోగించవలెనని ప్రధమంగా, స్త్రీల యొక్క కష్టములను, ముఖ్యంగా వితంతువుల దుర్భర పరిస్థితులను, తొలగించుటకు బూనుకొనవలెను. దక్షిణ భారతదేశంలో సంఘసంస్కరణకు పూనుకొని, కృషిచేసిన ప్రముఖులలో శ్రీ వీరేశలింగం పంతులుగారొకరు, ఆకాలంలో తమను ఎదుర్కొన్న కష్టపరిస్థితులను లెక్కచేయక వీరేశలింగం పంతులుగారు తమ త్యాగబుద్ధికి మిక్కిలి పాటుపడినారు. మనమురూడ పంతులుగారి అడుగుజాడలనే నడచి ఆయన తలపెట్టిన సంఘ పునర్నిర్మాణ కార్యక్రమమును కొనసాగించవలసియున్నది.

శాస్త్రజ్ఞులున్న యీ సభలో వేదాంత విషయమును గురించి, జీవితమంతా సైనిక శిబిరములలో గడిపిన, నన్ను ఉపన్యసించవలసిందని, మీరు కోరుటచే నేనేమి చెప్పవలెనో తోచకున్నది. నేను నా జీవితములో అధిక భాగమును కార్యనిర్వాహణమందే గడిపితిని, ఎప్పుడూ ఆలోచించుటలో గాని, తత్వ విచారణలోగాని కాలము గడిపి యుండలేదు. పాశ్చాత్య దేశములందు కార్యనిర్వాహణమునకే అధిక ప్రాధాన్యమివ్వబడుచున్నది. ఒకదేశముయొక్క గొప్పతనము ఆదేశముయొక్క సైనికశక్తిమీద ఆధారపడియుండును. కాని ఆ దేశపు భౌతిక సంపదలపై ఆధారపడియుండని అనంతమైన శైశాల్యము– అపారమయిన ప్రకృతిసంపద కలిగియుండియూ ఏమీ ప్రామఖ్యతని వహించలేని దేశములెన్నో వున్నవి ఒకదేశముయొక్క సైనికశక్తి ఆ దేశవాసుల సైతికబలముపై ఆధారపడియుండును. భారతదేశము సైనికశక్తి స్ఫూర్తిలు. అహింసాతత్వముమీద రక్తపాతములేకుండా స్వాతంత్ర్యము సంపాదించుట భారతీయుల సైతికశక్తిని చాటుచున్నది. స్వాతంత్ర్యము వచ్చినతరువాత దేశంలో జరిగిన, జరుగుచున్న సంఘటనలకు కారణం దేశంలో సైతికబలం తరగుటయేనని చెప్పక తప్పదు. భారతదేశ భవిష్యత్తు మీమీదే ఆధారపడియున్నది. మీరు కేవలం ఆలోచనలతోను, చర్చలతోను కాలమును గడుపక, కార్యరంగమున ఉరికి, మీ సోదరుల దుస్థితిని బాపుటకు ప్రయత్నించవలెను

నేటి మధ్యాహ్నం గవర్నరుగారు ధవళేశ్వరంవద్దనున్న వేమగిరిగట్టు హరిజనవాడలో స్త్రీలకై యాలయమునకు శంకుస్థాపన చేసిరి గవర్నరుగారు హరిజనుల ఆలయమునకు రు 200 లను విరాళమిచ్చిరి. తర్వాత గవర్నరుదంపతులు కాన్వాపాలిటన్ క్లబ్బువారు ఏర్పాటుచేసిన విందులో పాల్గొనిరి. రాత్రి కలకత్తామెయిలులో గవర్నరుదంపతులు మదరాసు వెళ్ళిరి

రాష్ట్ర గ్రామోద్యోగుల మహాసభ

చికాకోల్, మార్చి 9: ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల మహాసభ శ్రీ కె. వెంకట విశ్వనాథంగారి అధ్యక్షతన మొన్న పాలకొండలో జరిగెను. రాష్ట్రంలోని వివిధ ప్రాంతములనుండి దాదాపు 400 మంది ప్రతినిధులు విచ్చేసిరి. అధ్యక్షులు ఉపన్యసించుచు స్వాతంత్ర్యమువచ్చిన పిమ్మట గ్రామోద్యోగుల జీవితావస్థ సర్వహీనదశకొచ్చినదనీ, కొందరు తమ ఉద్యోగములకు రాజీనామాలు కూడ యిచ్చినారనీ చెప్పిరి ప్రస్తుతం అధికారంలో వున్న ప్రజాప్రభుత్వ ప్రభుత్వ యంత్రం సాగించుటకు గ్రామోద్యోగులు ఆధారభూతులు అట్టివారు జీతాలు పెంచుటయే కాక మీకు వారసత్వపు హక్కు ఉన్నదిగదా యని ప్రభుత్వం చెప్పు సబబు కాదు. వీరులూ చేయుచున్న వారికే నెలకు రు 32 జీతం వచ్చుచున్నది. ప్రస్తుత గ్రామోద్యోగుల పూర్వీకులు చేసిన సేవకు బహుమానంగా సర్వీసు యీనాములివ్వబడినవి. యిమ్మకొనే హక్కులేదన్నంతవరకు నాటిని అనుభవించినారు. 1850 లో ఆమ్మకొనే హక్కు యివ్వగానే అనేకమంది గ్రామోద్యోగులు తాతలనుండి అనుభవించుచున్న సర్వీసు యీనాములను అమ్మివేసినారు ప్రస్తుతం వీరికి మిగిలినది ఉద్యోగం మాత్రమే. అందుచేతతో బాటు మీ కీ వారసత్వపు హక్కులు వుండవలెను. అని అధ్యక్షులు చెప్పిరి. వారసత్వపు హక్కులు యధాతథంగా ఉండవలెను. పంచాయతీలలో గ్రామోద్యోగులకు స్థానం యివ్వవలెను. 1921 లో ఉద్యోగాలకు రాజీనామాలిచ్చి ఉద్యమంలో పాల్గొన్న వారి సంతతికి పెద్ద ఉద్యోగములివ్వవలెను. పంచాయతీబిల్లు తయారుచేయుటలో రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘమువారి సలహాలీసుకొనవలెను. వంశపారంపర్యంగా వచ్చు హక్కును తొలగించరాదు యని తీర్మానించిరి

ఇత్తెహాద్ దౌర్జన్యాలు

నిజాం ప్రధానికి శ్రీ ఖాండే లేఖ

హైదరాబాద్, మార్చి 11 : సంస్థానములో ఇత్తెహాద్ ముస్లిమీన్ ప్రత్యేకసైన్యమువారైన రజాకార్లు సాగించుచున్న దురంతములను అరికట్టవలసిందనీ, వెంటనే బాధ్యతాయుత ప్రభుత్వమును నెలకొల్పవలసిందనీ, కోరుటకుగాను నిజాం నవాబు వద్దకు రాయబారము వెళ్ళవలెనని యిటీవల యిక్కడ జరిగిన పౌర మహాసభలో నిర్ణయించిరి. ఈ తీర్మానమును ప్రతిపాదించి శ్రీ డి వి. శ్రీఖాండేగారు నిజాం ప్రభుత్వ ప్రధానమంత్రికి ఒక జాబు వ్రాయుచు, నవాబు దర్శనము యిప్పించవలసిందని కోరుచూ తాను లోగడవ్రాసిన జాబునకు ఇంతవరకు సమాధానము రాలేదని తెలియజేసిరి. ఇటీవల మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవ సందర్భమున కాశింరజ్వీ చేసిన ఉపన్యాసమును ఉదహరించి ప్రస్తావించుచు శ్రీ ఖాండేగారు ప్రధానమంత్రి వ్రాసిన జాబులో యిట్లు తెలియజేసిరి. "ఇత్తెహాద్ ముస్లిమీన్ అధ్యక్షుడు కాశింరజ్వీ సంస్థానములోని 164 లక్షల జనాభాను నాశనము చేసెదనని, నీచప్రచారము చేయుచున్నప్పటికీ ప్రభుత్వము మౌనముగా నుండుట యెందుకు మాకు ఆందోళన కలిగించుచున్నది నిజాంప్రభుత్వ సంకల్పముదే కాని. రజ్వీనోట పలుకుచుంటవని సంస్థానములో అధికసంఖ్యాకులైన హిందువులు భావించుచుండిరి. ప్రభుత్వము యీరజాకార్ల దురంతములను, యీ మతోన్మాద ప్రచారమును అరికట్టనంతవరకు హిందువులకు, సంస్థానములోని విజ్ఞానులకు. ప్రస్తుత ప్రభుత్వములో నమ్మకము కలుగును? నిజముగా మీ ప్రభుత్వము ప్రజల యోగక్షేమాభివృద్ధికి పాటుబడుచున్నచో, రజ్వీ దుష్ప్రచారమును అరికట్టుటకుగాను ప్రభుత్వము ఎటిచర్యలు తీసుకొనదలచుకున్నదో ప్రజలకు యెరియజేయవలసియున్నది."

వి. వి. పి. విలేఖరి

సంస్థానములోని నిజపరిస్థితులను విపులముగా తెలుసుకొనుటకు గాను ఢిల్లీలోని వి. వి. పి విలేఖరి రాబర్ట్‌సింపన్, ఇక్కడకు వచ్చెను, ఆతడు ఇచ్చట కొంతకాలము ఉండును.

జాం ప్రధానికి బోర్గాంకర్ లేఖ

హైదరాబాద్, మార్చి 11 : సంస్థానములో రజాకార్లు చేయుచున్న దురంతములను, రజ్వీచేయుచున్న విషప్రచారమును వివరించుచు సంస్థాన హిందూమహాసభ మాజీ అధ్యక్షులు శ్రీ గోపాలరావు బోర్గాంకర్‌గారు నిజాంప్రభుత్వ ప్రధానమంత్రికి యీక్రిందిజాబును వ్రాసిరి.

ప్రస్తుతం సంస్థానంలో ప్రభుత్వ అధికారం విషయములో రెండు విరుద్ధభావములున్నవి, ముస్లిములదే సర్వాధికారమని ఇత్తెహాద్ ముస్లిమీన్లు ప్రచారం చేయుచుండిరి. ప్రజలకే సర్వాధికారమని సంస్థాన కాంగ్రెస్, కదితర రాజకీయపక్షములు వాదించుచున్నవి సంస్థానంలో రజాకార్లు చేయుచున్న దురంతములు నానాటికి మితిమీరుచున్నవి రజ్వీ ముస్లిములను ఉద్రేకపరచు విషప్రచారం చేయుచు, డెమో ర్లీడర్ జిల్లాలో యీ రజాకార్లు చేయుచున్న అమానుష కృత్యములనుగురించి హృదయవిదారక మైనవార్తలు వచ్చుచున్నవి ప్రభుత్వం సంస్థానంలో ప్రస్తుతం జరుగుచున్న ఘటనలనుగురించి ఆలోచించి ప్రజల యోగక్షేమాభివృద్ధికై తాము అవలంబింపనున్న విధానమును వెంటనే తెలియజేయవలెను లేని యెడల సంస్థానం మరింత కల్లోలములకు గురికాగలదు. (స్వ వి)

దివ్యజ్ఞాన సమాజముల ఫెడరేషన్ వార్షికోత్సవం

బెజవాడ, మార్చి 9 స్థానిక దివ్యజ్ఞాన సమాజములపుల ఫెడరేషన్ వార్షికోత్సవము శ్రీ అప్పలా గోపాలకృష్ణమూర్తిగారి అధ్యక్షతను మొన్న జరిగెను. ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ కందిముళ్ల సత్యనారాయణగారు ఉపన్యసించుచు కమ్యూనిజంను అరికట్టి ఉద్రేకపరులైన యువకులను జ్ఞానభిక్షపెట్టి సన్మార్గమునకు తెచ్చుటే యీసభ లక్ష్యమని చెప్పిరి శ్రీ జొన్నలగడ్డ శంకరదత్తశాస్త్రిగారు ఉపన్యసించుచు యువకులు తమకాలమును పుస్తకాలయాలలో గ్రంథపఠనమందు విజ్ఞానమును సంపాదించవలెనని చెప్పిరి శ్రీమతి యాద్దనపూడి రత్నమాంబగారు ఉపన్యసించుచు యువకులు తమ యౌవనదశను పవిత్రాదర్శములతో మానవసమాజ నిర్మాణమునకు వినియోగించుట ఉత్తమమని హెచ్చరించిరి. అధ్యక్షులు 'సహపరత్వము' అను విషయముపై ఉపన్యసించిరి క్రొత్త సంవత్సరమునకు అధ్యక్షులుగా శ్రీ. పార్థసారథి, కార్యదర్శిగా కందిముళ్ల సత్యనారాయణమూర్తిగార్లు ఎన్నుకొనబడిరి

కస్తూరిబా జయంతి ఉత్సవం

గుంటూరు, మార్చి 11 : స్థానిక శ్రీ మహాలక్ష్మి ఉకనముందిరములో మాతా కస్తూరిబా జయంతి ఉత్సవమును జరిపిరి. శ్రీమతి మద్ది బాలా త్రిపురసుందరమ్మగారు అధ్యక్షత వహించిరి. శ్రీమతి రాజ్యలక్ష్మమ్మగారు కస్తూరిబా జీవిత విశేషములను గురించి మాట్లాడిరి. (స్వ. వి)

ఆది ఆంధ్రులకు గృహదానం

కొత్తపల్లి, మార్చి 10: కృష్ణాజిల్లా నందిగామ తాలూకా కొత్తపల్లి గ్రామ మునసబు శ్రీ కుమ్మల గోపాలయ్యగారు 28-9-47 తేదీన పరమపదించిరి. వారి కుమారుడు శ్రీ కుమ్మల గోపాల కృష్ణమూర్తిగారు తండ్రిగారి ఆత్మశాంతికిగాను పేదలైన ఆదిఆంధ్రులకు 30 గృహములను, రెండు ఎకరముల భూమిని దానముచేసి, అందు మహాత్మాగాంధి ఆలయమును, గృహములను నిర్మించుటకు నిశ్చయించిరి ఇట్టి ఉత్తమ దానము నొసంగుటకు నిశ్చయించుకొనిన శ్రీ కుమ్మల గోపాల కృష్ణమూర్తిగారికి మా కృతజ్ఞతాభివందనములు తెలియజేయుచున్నాము. అని కొత్తపల్లిగ్రామ ఆది ఆంధ్ర సంఘమువారు వ్రాసిరి.

ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘం

బెజవాడ, మార్చి 9 : ఆంధ్ర రాష్ట్ర మహిళా సంఘ కార్యదర్శిని శ్రీమతి యాద్దనపూడి రత్నమాంబగారిట్లు వ్రాసిరి : రాష్ట్ర మహిళాసంఘ కార్యాలయము. కృష్ణాజిల్లా మహిళాసంఘ కార్యాలయము బెజవాడ పట్నం గవర్నరుపేటలోని దివ్యజ్ఞాన సమాజమందిరములో ఏర్పాటు చేయబడినవి రాష్ట్రంలో గల మహిళా సంఘములకు తమ కార్యక్రమము నిచ్చుటకు అన్ని ఏర్పాటు చేయబడినవి. రాష్ట్రంలో గల అన్ని గ్రామములలోను మహిళా సంఘముల ఏర్పాటు చేయు నిమిత్తం అన్ని జిల్లాలలోను పర్యటన చేయదలచినాము. పర్యటన కార్యక్రమం త్వరలో తెలియజేయబడును.

ఆంధ్రప్రాంత హిందీ ప్రచారసభ సమావేశము

గుడివాడ, మార్చి 10: ఆంధ్ర ప్రాంత హిందీ ప్రచారసభ సర్వసభ్య సమావేశము శ్రీ జొన్నలగడ్డ వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను యిటీవల యిక్కడ జరిగెను జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, కర్ణవీర నాగేశ్వరరావుగార్లను సాహిత్య, శిక్షా మంత్రులుగ నియమించిరి. శ్రీ మల్లెల వెంకటేశ్వర్లుగారు కార్యదర్శిగా ఎన్నికైరి.

మల్లిఖార్జునస్వామి దేవాలయములో హరిజనుల ప్రవేశం

మదనపల్లి, మార్చి 10: ఈ తాలూకా తంబళ్లపల్లి గ్రామ హరిజనులు శివరాత్రినాడు మల్లయ్య కొండపైగల మల్లిఖార్జునస్వామి ఆలయంలో ప్రవేశించిరి. ఈతాలూకాలో యిది ప్రసిద్ధికెక్కిన దేవాలయము

గాంధీజీ శిలావిగ్రహప్రతిష్ఠ

పొన్నూరు, మార్చి 9 : ఈ పురజనుల విరాళములచే స్థానిక శ్రీ భావనారాయణస్వామి ఆలయమువద్ద నూతనముగా నిర్మింపబడిన మహాత్మాగాంధీ దేవాలయములో శ్రీ.గొల్లపూడి సీతారామశాస్త్రిగారు గాంధీజీ శిలావిగ్రహమును ప్రతిష్ఠించిరి. ఆ సందర్భమున శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో సీతారామశాస్త్రిగారు గాంధీజీ ఆశయములను గురించి ఉపన్యసించిరి.

భారత మహిళామండలి వార్షికోత్సవము

బెజవాడ, మార్చి 9 : భారత మహిళామండలి వార్షికోత్సవము శ్రీమతి గుడివాడ ఇందుమతీదేవి గారి అధ్యక్షతను యిటీవల యిక్కడ జరిగెను. మండలి చరిత్రనుగూర్చి కొండా ఉపన్యసించిరి. క్రొత్త సంవత్సరమునకు అధ్యక్షురాలుగా శ్రీమతి చెరకూరి విశాలాక్షమ్మ, కార్యదర్శినిగా ఈడ్పుగంటి రత్నమాంబ, కోశాధికారినిగా డి. కలసిబాయమ్మగార్లు ఎన్నికైరి.

ఆంధ్ర చారిత్రక పరిశోధకసంఘ సమావేశము

రాజమండి, మార్చి 9: ఆంధ్ర చారిత్రక పరిశోధక సంఘ సమావేశము శ్రీ వడ్డాది అప్పారావుగారి అధ్యక్షతను మొన్న జరిగెను డాll కల్యాణపూర్ణ లక్ష్మీనారాయణ పుగారు ఉపన్యసించుచు, ఇండియన్ యూనియన్‌లోని 18 జిల్లాలలో హైదరాబాదులోని తెలుగు జిల్లాలను కలిపి విశాలాంధ్రను నిర్మించవలసిన ఆవశ్యకతను గురించిచెప్పిరి

ఎర్రగొండపాలెంలో కలరా

మార్కాపురం, మార్చి 10 : ఈతాలూకా ఎర్రగొండపాలెంలో మొన్నయిద్దరికి కలరా తగిలివెంటనే మరణించిరి. ఆరోగ్యశాఖవారు వ్యాధి నిరోధమునకు తగు ప్రయత్నములు చేయుచుండిరి.

సరస్వతీ సంగీత పాఠశాల

మదరాసు, మార్చి 11: మదరాసు సంగీత కళాశాల ప్రధానాచార్యులు శ్రీ ఎస్. వి పార్థసారథి గారిట్లు వ్రాసిరి. రాజమహేంద్రవరం ఇన్నీసుపేటలో ని సరస్వతీ సంగీత పాఠశాలలో మే నెల 3 వ తేదీనుండి జూన్ 5 వ తేదీవరకు వసంతకాలపు సంగీత తరగతులు నడుపబడును. పారగూర విద్యార్థులకు భోజనవసతి సౌకర్యములు ఏర్పాటు చేయబడుచున్నవి. వివరములు కావలసినవారు మార్చినెల 31 వ తేదీలోగా ఎస్. వి. పార్థసారథి ప్రధానాచార్యులు, మదరాసు సంగీత కళాశాల, గోపాలపురం, మదరాసు, చిరునామాకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

Edited, Printed & Published by S. Sambu Prasad at the Andhra Patrika Press, No. 7. Thambu Chetty St. Madras.